www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 328 ISSUE : 328 | శుక్రవారం, 24 ఏప్రిల్, 2026 FRIDAY, APRIL 24, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## సెలవులొచ్చేశాయ్..

• నేటి నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు • జూన్ 12న తిరిగి తెరుచుకోనున్న పాఠశాలలు • తెలుగు రాష్ట్రాల పాఠశాలల విద్యాశాఖ ప్రకటన

2 లో..








# సీబీఐపై ఒత్తిడి తెద్దాం

### 27న కాళేశ్వరంపై సీఎం రేవంత్ నేతృత్వంలో సీబీఐ డైరెక్టర్‌ను కలవనున్న మంత్రుల బృందం

• హైకోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరమైన అంశాలపై ఐదుగురితో కమిటీ • మంత్రివర్గ భేటీలో నిర్ణయాలు • ఘోష్ కమిషన్ ఏర్పాటు చట్టబద్ధమేనన్న క్యాబినెట్ • సుప్రీంకు వెళ్లాలా? కమిషన్ గడువు పొడిగించాలా? అనే అధ్యయనానికి మంత్రివర్గ ఉపసంఘం • రాష్ట్ర మంత్రివర్గంలో నిర్ణయాలు

హైదరాబాద్,
(వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 23:

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై వెంటనే దర్యాప్తు ప్రారంభించేలా సీబీఐపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి సీబీఐ డైరెక్టర్‌ను కలవాలని నిర్ణయించారు. ఈ నెల 27న పలువురు మంత్రులతో కలిసి ఆయన ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. సీఎం అధ్యక్షతన సచివాలయంలో గురువారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు సాగిన భేటీలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరంపై విచారణ కోసం ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయటాన్ని హైకోర్టు తప్పుబట్టలేదని రాష్ట్ర మంత్రివర్గం అభిప్రాయపడింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కోర్టు కొట్టివేయలేదని, పిటిషనర్లకు నోటీసులు ఇవ్వలేదనే సాంకేతిక కారణాల ఆధారంగా మాత్రమే బుధవారం తీర్పునిచ్చిందని పేర్కొంది. జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చట్టబద్ధమని, రాజ్యాంగబద్ధమని అభిప్రాయపడింది. ముఖ్యంగా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై మంత్రులు చర్చలు జరిపారు. సమావేశ నిర్ణయాలను మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు మీడియాకు వెల్లడించారు. హైకోర్టు తీర్పును అధ్యయనం చేసి, న్యాయ నిపుణులతో చర్చించి, తదుపరి చర్యలను ప్రభుత్వానికి సూచించేందుకు మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఈ ఉపసంఘంలో తనతోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు ఉంటారని వెల్లడించారు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తునకు ప్రభుత్వం జీఓ జారీ చేసి 9 నెలలైనా ఇంకా దర్యాప్తు ప్రారంభం కాలేదని విమర్శించారు. హైకోర్టు తీర్పు సీబీఐ దర్యాప్తునకు ఎలాంటి అడ్డంకి కాదని న్యాయ నిపుణులు తెలిపినట్లు చెప్పారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావులపై తదుపరి చర్యలు తీసుకోరాదనిమాత్రమే హైకోర్టు చెప్పిందని, వారు నిర్దోషులని చెప్పలేదని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. జస్టిస్ ఘోష్ నివేదికను కొట్టివేయడానికి హైకోర్టు నిరాకరించిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారో తెలియడం లేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఎన్‌డీఎస్ఏ చైర్మన్ అనిల్‌జైన్ మేడిగడ్డకు వచ్చారని మంత్రి తెలిపారు. ఎన్‌డీఎస్ఏ బీజేపీ సంస్థ కాదని, రాజ్యాంగ బద్ధ సంస్థ అనే విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ గుర్తించాలని మిగతా 2లో..

### ఆర్టీసీ కార్మికుల సమ్మెలో

# తీవ్ర విషాదం



### వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న శంకర్‌గౌడ్

• పరిస్థితి విషమం.. కార్మికుల్లో తీవ్ర ఆందోళన • రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజు కొనసాగిన సమ్మె • పోలీస్ భద్రత మధ్య 45శాతం బస్సులు రోడ్లపైకి.. • తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్ల నియామకాలు • సమ్మెపై మంత్రివర్గ సమావేశంలో చర్చ • కార్మిక సంఘం నేతలను చర్చలకు పిలిచిన ప్రభుత్వం • నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి నేతృత్వంలో సమావేశం • రోజుకో తరహాలో నిరసన కార్యక్రమాలు: ఆర్టీసీ జేఏసీ • తొందరపాటు వద్దు.. ప్రాణం పోతే తిరిగిరాదు! • ఆర్టీసీ కార్మికుడి ఆత్మహత్యాయత్నంపై సీఎం రేవంత్

హైదరాబాద్,
(వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 23:

ఆర్టీసీ కార్మికుల సమ్మెలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ కోలా శంకర్‌గౌడ్ ఆత్మహత్యాయత్నం చేశారు. బస్‌స్టేషన్‌లోనే ఒంటిపై పెట్రోలు పోసుకుని, నిప్పంటించుకున్నారు. మిగతా 2లో..







### ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నీ

# 100 రోజుల్లో చెల్లిస్తాం

• అవసరమైతే ప్రజాప్రతినిధుల వేతనాల్లో 50 శాతం కట్ చేసి సర్దుబాటు • రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం • క్యాబినెట్ భేటీ వివరాలు వెల్లడించిన మంత్రులు

హైదరాబాద్,
(వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 23:

ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటినీ 100 రోజుల్లో క్లియర్ చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి రూ.8 వేల కోట్లు, ఉద్యోగుల బిల్లులకు సంబంధించి రూ.6,200 కోట్లు.. మొత్తం రూ.14,200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని 100 రోజుల్లో చెల్లించేలా ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించింది. అలాగే.. సమ్మెను విరమించాలంటూ ఆర్టీసీ ఉద్యోగులకు విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర క్యాబినెట్ సమావేశం గురువారం సచివాలయంలో జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన భేటీ.. రాత్రి 7.30 గంటల దాకా కొనసాగింది. అనంతరం.. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి క్యాబినెట్ సమావేశం వివరాలను విలేకరులకు వెల్లడించారు. పదేళ్లు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం ఉద్యోగుల బిల్లులను రూ.వేల కోట్ల మేర పెండింగ్‌లో పెట్టిందని.. తెలంగాణ ఏర్పడే నాటికి ఒక్క మిగతా 2లో..

### పశ్చిమ బెంగాల్‌లో

# పోటెత్తిన ఓటర్లు!

• తొలిదశలో 91.78% పోలింగ్ నమోదు
• రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం
• తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా పోలింగ్
• రికార్డు స్థాయిలో 85.14% పోలింగ్
• కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) ప్రకటన

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ఓటర్లు పోటెత్తారు. గురువారం జరిగిన తొలిదశ అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా పోలింగ్ నమోదైంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ ఆ రాష్ట్రంలో ఇంత భారీస్థాయిలో పోలింగ్ శాతం నమోదు కావటం ఇదే ప్రథమం. మొత్తం 294 శాసనసభ నియోజకవర్గాలకుగాను తొలిదశలో 152 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. 16 జిల్లాల పరిధిలో జరిగిన ఎన్నికలకు ఓటర్లు తండోపతండాలుగా తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ రికార్డు స్థాయి పోలింగ్ తమకు అనుకూల సంకేతమని, వరుసగా నాలుగోసారి అధికారం తమదేనని తృణమూల్ కాంగ్రెస్ అధినాయకులు, సీఎం మమ తా బెనర్జీ ప్రకటించగా.. రాష్ట్రంలో ఈసారి మార్పు తథ్యమని, బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుందని ప్రధాని మోదీ మిగతా 2లో..





## పెట్రోల్, డీజిల్ ధరలు పెంచబోం..

• ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించిన కేంద్ర పెట్రోలియం శాఖ
• సామాన్యులకు ఊరట

2 లో..

ఎన్నికల తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ.28 వరకూ పెరిగే ఛాన్స్ ఉందంటూ మీడియాలో వచ్చిన వార్తలపై కేంద్రం తాజాగా స్పందించింది. ఆ కథనాల్లో వాస్తవం లేదని పేర్కొంది. ఈ మేరకు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది.



## తిరుపతిలో తీవ్ర విషాదం

• తల్లి, భార్యను చంపి వ్యక్తి ఆత్మహత్య • తండ్రిని రక్షించే క్రమంలో ఇద్దరు పిల్లలూ మృత్యువాత

6 లో..

# మక్క రైతు అరిగోస!

• దిగుబడికి తగ్గట్టు ఏర్పాటు చేయని కొనుగోలు కేంద్రాలు • తేమ, ఇతర సాకులతో కొర్రీలు..? • పంట నిల్వ చేసుకునే పరిస్థితి లేక అగ్గువకే 'ప్రైవేట్'కు అమ్ముకుంటున్న వైనం





మొక్కజొన్న కొనుగోలు కేంద్రం కోసం రావినూతల రైతులు ఆందోళన

వరంగల్/హైదరాబాద్,
(వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 23:

యాసంగిలో పెద్ద మొత్తంలో పండించిన మక్కల అమ్మకాలకు అన్నదాతలు ఆరిగోస పడుతున్నారు. దిగుబడికి తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం, ఏర్పాటు చేసిన అరకొర కేంద్రాల్లో ఇప్పటికే వేల బస్తాల మక్కలు పేరుకుపోవడం, తేమ, ఇతర సాకులతో కొర్రీలు పెడుతుండడంతో రైతులు పండించిన పంటను నిల్వ చేసుకునే పరిస్థితి లేక అగ్గువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి ఆర్థికంగా నష్టపోవలసిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో మక్కలకు క్వింటాల్‌కు రూ.2,400 చెల్లిస్తుండగా, మిగతా 2లో..




## అటు ఎండ.. ఇటు వాన

• క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు • ఈ నెలాఖరు వరకు వానలు.. • కొనసాగుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,
(వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 23:

తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. భిన్నవాతావరణం కొనసాగుతున్నది. మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వేడిగాలులు, సాయంత్రం క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మేఘాలు కమ్ముకున్నాయి. వాతావరణం చల్లబడిపోయింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. ఉరుములు, మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 328 వార్త వేదిక సూర్య శుక్రవారం, 24 ఏప్రిల్, 2026

# ఆర్టీసీ కార్మికుల సమ్మెలో తీవ్ర విషాదం

(మొదటి పేజీ తరువాయి)



ప్రయాణికులు, కార్మికులు వెంటనే మంటలు ఆర్పి ఆస్పత్రికి తరలించారు. శంకర్‌గౌడ్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. నల్లగొండ, ఖమ్మంలలో మరో ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్లు కూడా ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ వరుస పరిణామాలతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. మరోవైపు సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగింది. తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్లను నియమించడం, పోలీసులతో భద్రత ఏర్పాటు చేయడంతో గురువారం 45శాతం వరకు బస్సులు నడిచాయి. కాగా, రెండో రోజు సమ్మెలో ఊహించని పరిణామాలు చోటు చేసుకోవడంతో సమ్మె తదుపరి కార్యరూపం ఎలా ఉంటుందోననే అంశంపై నిఘా వర్గాలు రంగంలోకి దిగినట్టు సమాచారం. బస్సులు సరిపడా లేకపోవడంతో ప్రైవేటు వాహనాల దోపిడీ కొనసాగింది. రెండింతలకుపైగానే చార్జీలు వసూలు చేస్తుండటంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం కూడా ఆర్టీసీ జేఏసీ సమ్మె కొనసాగింది. కార్మికులు విధులు బహిష్కరించి డిపోల ముందు, బస్‌స్టేషన్లలో నిరసన ప్రదర్శనలు, నిరాహార దీక్షలు నిర్వహించారు. బస్సులు బయటికి రాకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్మికులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకున్నాయి. పలుచోట్ల సమ్మెలో పాల్గొంటున్న ఆర్టీసీ కార్మికులకు టెంట్లు, సామగ్రి సరఫరా చేయవద్దంటూ స్థానిక పోలీస్ స్టేషన్ల నుంచి టెంట్‌హౌస్‌ల నిర్వాహకులకు ఆదేశాలు వెళ్లాయి. పలుచోట్ల వేసిన టెంట్లను కూడా తొలగించారు. దీనితో ఆర్టీసీ కార్మికులు ఎండలోనే ఆందోళనలు కొనసాగించారు. తమ సమ్మెకు అడ్డుపడొద్దని కోరుతూ కొన్నిచోట్ల కార్మికులు పోలీసు అధికారుల కాళ్లు పట్టుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో ఒక తాత్కాలిక డ్రైవర్ బస్సును డిపో నుంచి బయటికి తీస్తుండగా.. ఇద్దరు మహిళా కండక్టర్లు మంజుల, సునీత బస్సుపై కారం చల్లారు. దీనిపై డిపో మేనేజర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ముమ్మరం చేశాయి. డిపోలు, బస్టాండ్ల వద్ద పోలీసులను మోహరించారు. బస్సుల్లోనూ పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. తాత్కాలిక ప్రాతిపదికన డ్రైవర్లు, కండక్టర్లను నియమించారు. ఈ క్రమంలో గురువారం సుమారు 45శాతం బస్సులు రోడ్డెక్కాయని అధికారులు తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులు 98శాతం, అద్దె బస్సులు 95శాతం, ఆర్టీసీ బస్సులు 15శాతం నడిచాయని తెలిపారు. నారాయణపేట్, సిద్దిపేటలలో మాత్రం బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. ఇక సమ్మె కొనసాగుతున్న విషయం తెలిసిన జనం చాలా వరకు ప్రయాణాలు మానుకున్నారు. అత్యవసరమైన వారు, ముందే ఇతర ప్రాంతాలకు వెళ్లి చిక్కుకున్నవారు మాత్రం బస్టాండ్లకు వచ్చారు. దీంతో ప్రధాన బస్టాండ్లు బోసిపోయి కనిపించాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో బస్సుల్లో కండక్టర్లు లేకపోవడంతో మహిళలతోపాటు పురుషులూ ఉచితంగానే ప్రయాణించారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం జరిగిన కేబినెట్ భేటీలో ఆర్టీసీ సమ్మెపై చర్చ జరిగింది. కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లు, వాటికి పరిష్కారాలు, సమ్మె పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆర్టీసీ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ''ఆర్టీసీకి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలు పరిష్కరించాం. పీఆర్సీ, ఉద్యోగుల విలీనం, సంఘాలకు గుర్తింపుపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కార్మికులెవరూ తొందరపాటు చర్యలకు పాల్పడవద్దు. అనాలోచిత నిర్ణయాలు తీసుకోవద్దు'' అని విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి రోజుకో తరహాలో నిరసనలు: జేఏసీ

తమ 32 డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మన్ థామ్‌సరెడ్డి చెప్పారు. మూడు ప్రధాన డిమాండ్లను పక్కనబెట్టి 29 అంశాలను పరిష్కరిస్తామని మంత్రి చెప్పిన మాటలతో కార్మికులు కలత చెంది అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సమ్మెలో రోజుకో విధంగా నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామన్నారు. శుక్రవారం బస్‌డిపోల ఎదుట మౌన ప్రదర్శనలు నిర్వహిస్తామని చెప్పారు. తర్వాత వరుసగా వంటా వార్పు, కార్మిక కవాత్, 27న ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాల సమర్పణ, 28న మహిళా కార్మికుల బతుకమ్మ, 29న డిపోల ముందు అర్ధనగ్న ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించామని థామ్‌సరెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలనే డిమాండ్ చేస్తున్నామని టీఎంయూ మాజీ అధ్యక్షుడు అశ్వత్థామరెడ్డి స్పష్టం చేశారు. నర్సంపేటలో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం వార్తలు వచ్చిన కాసేపటికి నల్లగొండ బస్టాండ్ ప్రాంగణంలో మిర్యాలగూడ డిపో డ్రైవర్ వెంకన్న ఆత్మహత్యాయత్నం చేశారు. బస్టాండులోని నాన్‌స్టాప్ బస్ కౌంటర్ వద్ద నిలబడి ఒంటిపై పెట్రోల్ పోసుకున్నారు. సహచర కార్మికులు, పోలీసులు ఇది గమనించి వెంటనే ఆయనను ఆపారు. ఆయన వస్త్రాలను తొలగించి, నీళ్లు ఒంటిపై నీళ్లు పోశారు. మరోవైపు ఖమ్మం నగరానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ గూడూరి లింగారెడ్డి భద్రాచలం డిపోలో పనిచేస్తున్నారు. సమ్మె కారణంగా విధులకు వెళ్లని ఆయన గురువారం సాయంత్రం ఇంటి వద్ద పురుగుల మందు తాగారు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. తమ సమస్యల పరిష్కారంపై ఆందోళనతోనే లింగారెడ్డి ఆత్మహత్యాయత్నం చేశారని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు తెలిపారు. కాగా, వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్న సమయంలో డ్రైవర్ శంకర్‌గౌడ్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. శంకర్‌గౌడ్‌కు ఏదైనా జరిగితే సీఎం, మంత్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎర్రబెల్లి అన్నారు.'

## అఘాయిత్యాలకు పాల్పడొద్దు.. ఆదుకుంటాం: పొన్నం

మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రాత్రి కంచన్‌బాగ్ అపోలో ఆస్పత్రికి వెళ్లి డ్రైవర్ శంకర్‌గౌడ్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తర్వాత పొన్నం మీడియాతో మాట్లాడారు. డ్రైవర్ శంకర్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్పారు. ''సమస్యలు పరిష్కరించడంపై ప్రభుత్వం సానుకూలంగా ఉంది. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఎవరూ అధైర్యపడవద్దు. అఘాయిత్యాలకు పాల్పడవద్దు. ఆర్టీసీ కార్మికులు మా కుటుంబ సభ్యులే. గతంలో సమ్మెలు జరిగినప్పుడు పదుల సంఖ్యలో కార్మికులు చనిపోతే ఏ ఒక్క మంత్రి కూడా వచ్చి పరామర్శించలేదు. కానీ కార్మికుల పట్ల మా ప్రభుత్వానికి బాధ్యత ఉంది. మా సోదరులకు అండగా ఉంటాం'' అని చెప్పారు. కాగా, శంకర్‌గౌడ్ మృతిచెందారని.. ఇది తెలిస్తే ఆర్టీసీ కార్మికులు భారీగా ఆందోళనకు దిగవచ్చనే ఉద్దేశంతో ప్రకటించలేదని ప్రచారం జరిగింది. అది అవాస్తవమని, ఆర్టీసీ కార్మికుల్లో ఆందోళన రేపేలా ఇలాంటి ప్రచారం చేయవద్దని మంత్రి పొన్నం పేర్కొన్నారు.-

## ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నీ 100 రోజుల్లో చెల్లిస్తాం

రూపాయి కూడా బకాయి లేదని పేర్కొన్నారు. రిటైర్‌మెంట్ వయసు పెంచటంతో పాటు రిటైర్ అయిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆర్థిక ప్రయోజనాలను ఇవ్వకపోవడంతో రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వారు ఆఫీసుల చుట్టూ, సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా వెంటనే వారి బకాయిల చెల్లింపునకు తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వీటిని వెంటనే ఇవ్వలేని పరిస్థితి ఉన్నప్పటికీ.. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి, అవసరమైన నిధులను సర్దుబాటు చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. అవసరమైతే తమ జీతాలు, ప్రజా ప్రతినిధులకు ఇచ్చే జీతాల నుంచి 50శాతం మొత్తాన్ని రిటైర్డ్ ఉద్యోగులకు సర్దుబాటు చేయడానికి మంత్రులందరూ ఉదారంగా ముందుకువచ్చారు. ఆర్థిక వనరుల సమీకరణ మంత్రివర్గ ఉప సంఘం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు, బాధ్యులైన వారందరితో చర్చలు జరపాలని, వీలైనంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

# సీబీఐపై ఒత్తిడి తెద్దాం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలా? ఘోష్ కమిషన్ గడువు పొడిగించాలా? అనే అంశాలపై సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ తదితర న్యాయ నిపుణులతో ఉపసంఘం చర్చించి ఒక నిర్ణయానికి వస్తుందని మంత్రి తెలిపారు. కాళేశ్వరం బ్యారేజీలపై ఎన్‌డీఎస్‌ఏ, కాగ్, విజిలెన్స్‌లు ఇచ్చిన నివేదికల ఆధారంగానే సీబీఐ విచారణకు ప్రభుత్వం సిఫారసు చేసిందని తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద రూ.38 వేల కోట్లతో ప్రాజెక్టు నిర్మించి ఉంటే, 16.50 లక్షల ఎకరాలకు సాగు నీరందేదని అన్నారు. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చడం నష్టం చేసిందని నివేదికల్లో ఉందన్నారు.

గుండెకాయ కుంగిపోయింది

కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ గుండెకాయలాంటిదని, అదే ఇప్పుడు కుంగిపోయిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గుండెకాయ లాంటి మేడిగడ్డ కుంగిపోయిన తర్వాత కూడా రాష్ట్రంలో ఎక్కడ నీళ్లు వచ్చినా కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లేనని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరంతో తెలంగాణకు శాశ్వతంగా నష్టం చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్ర ప్రజలపై ఏటా రూ.20 వేల కోట్ల వరకు భారం పడుతోందని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలో డి జైన్ చేసి నిర్మించి, వారి పాలనలోనే కుంగిపోయిన ఈ బ్యారేజీల డిజైన్లలోనే లోపం ఉందని ఎన్‌డీఎస్‌ఏ బీఆర్‌ఎస్ అధికారంలో ఉండగానే చెప్పిందని గుర్తు చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు రిపేర్ చేస్తే చాలన్న హరీశ్‌రావు సూచనపై ఉత్తమ్ మండిపడ్డారు. 'మీ సలహాలు మాకు అవసరం లేదు. హరీశ్‌రావుకంటే తెలివైన వారు ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. బ్యారేజీ కూలిపోతే 44 గ్రామాలు, భద్రాచలం పట్టణం కొటుకుపోతాయి. బ్యారేజీలకు డ్యామ్‌లకు తేడా తెలియనివారు సలహాలిస్తున్నారు' అని మండిపడ్డారు. బ్యారేజీల పునరుద్ధరణ చిత్తశుద్ధితో చేపడతామని తెలిపారు. జరిగిన నష్టానికి కారకులెవరో తేలాల్సిందేనని స్పష్టంచేశారు.

# పశ్చిమ బెంగాల్‌లో పోటెత్తిన బెంగాలీలు!

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తృణమూల్, బీజేపీ శ్రేణుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దక్షిణ్ దినాజ్‌పూర్ అనే నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిపై తృణమూల్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. అధికారులు తక్షణం స్పం దించి.. భారీ ఎత్తున పోలీసులను, కేంద్ర బలగాలను మోహరించారు. లాఠీచార్జి చేసి బలగాలు పరిస్థితులను అదుపులోకి తెచ్చాయి. రెండో దశ పోలింగ్ ఏప్రిల్ 29వ తేదీన జరగనుంది. ఫలితాలు మే 4వ తేదీన విడుదలవుతాయి.

## తమిళనాడులో 85.14% పోలింగ్

**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భారీ పోలింగ్ నమోదైంది. 85.14 శాతం ఓటింగ్ జరిగినట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) ప్రకటించింది. గత ఎన్నికలతో (73.63%) పోలిస్తే ఈసారి 11.51% అత్యధికంగా నమోదైనట్లు తెలిపింది.




# మక్క రైతు అరిగోస!

(మొదటి పేజీ తరువాయి)



అక్కడ రోజుల తరబడి నిరీక్షించే పరిస్థితి లేక ప్రైవేటు వ్యాపారులకు క్వింటాలకు కనిష్టంగా 1,500 నుండి గరిష్టంగా 1,900 వరకు విక్రయించి క్వింటాలకు 400 నుండి 500 రూపాయల చొప్పున నష్టపోతున్నారు. యాసంగి సీజన్లో జిల్లా వ్యాప్తంగా లక్షన్నరకు పైగా ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. ఎకరానికి తక్కువలో తక్కువ 25 క్వింటాళ్ల నుంచి 40 క్వింటాళ్ల వరకు పంట దిగుబడి వచ్చింది.ఫలితంగా జిల్లాలో ఎక్కడ చూసినా మక్కజొన్నలే కనిపిస్తున్నాయి. అయితే జిల్లా వ్యాప్తంగా 20 కొనుగోలు కేంద్రాలను మార్క్ఫెడ్ సంస్థ ఏర్పాటు చేసింది. ఆయా కేంద్రాల్లో విక్రయించడానికి తెచ్చిన మక్కలతో కిక్కిరిసిపోవ డంతో కొనుగోళ్లకు జాప్యం జరుగుతోంది. ఒక్కో రైతు 20 రోజుల నుండి కొనుగోలు కేంద్రాల్లో మక్కలను విక్రయించ డానికి పడికాపులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. రోజుల తరబడి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నిరీక్షించలేక, సాగు చేసిన మక్క పంట నిల్వను చూసుకునే పరిస్థితి లేక, వాతావరణ మార్పుల నేపథ్యంలో ఎంతకు అంతకు అమ్మ డానికి అన్నదాతలు ఆసక్తి చూపిస్తున్నారు. ఫలితంగా మార్క్ఫెడ్ సంస్థ ద్వారా మక్కలు విక్రయించడానికి కొను గోలు కేంద్రాలకు తెచ్చిన రైతులు కొనుగోళ్లకు తేమ, ఎకరా నికి 25 క్వింటాళ్ల మక్కలు మాత్రమే కొంటామని,ఇతర సాకులతో కొర్రీలు పెట్టడం వల్ల గత్యంతరం లేని పరిస్థి తుల్లో అగ్గువకు ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తూ నష్టపో తున్నారు.ప్రైవేట్ ట్రేడర్లు ఇదే అదనుగా భావించి కనీసం మద్దతు ధరకు మక్కలు కొనకుండా, ఇష్టం ఉన్న ధరకు కొంటున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు, ఇటు ప్రైవేటు ట్రేడర్ల దోపిడీ వల్ల ఈ యాసంగి సీజన్లో మొక్క జొన్న పంట సాగు చేసిన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నా మని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యాసంగి సీజన్లో పండిం చిన మక్కజొన్న పంట వ్యాపారులకు లాభాల సిరులు కురి పిస్తుండగా, ఆరుగాలం కష్టపడి పండించిన అన్నదాతకు మద్దతు ధర లభించక నష్టాల పాలవుతున్నట్లు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. వ్యాపారులు మొక్కజొన్నలకు క్వింటాలకు కనిష్టంగా 1750 రూపాయలు మాత్రమే పెడుతున్నారని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి విక్రయించే పరిస్థితిలో సి ద్ధం చేసిన మక్కలకు కూడా 1900 రూపాయలకు మించి ధర పెట్టడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అమ్మకానికి సిద్ధం చేసిన పంట నిలువ చేసుకునే పరిస్థితి లేకపో వడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు ట్రేడర్లకు విక్రయి స్తున్నట్లు రైతులు చెప్పారు. ప్రైవేటు ట్రేడర్లకు మక్కలు, ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతుల నుండి చార్జీల పేరుతో దోపిడీ చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్ల ద్వారా వే బ్రిడ్జి కాంటా వేయించినప్పటికీ, హమాలీ, కూలి, దడు వాయి చార్జీల పేరుతో బస్తాకు 16 రూపాయల నుండి 23 రూపాయల వరకు కోత విధిస్తున్నారని రైతులు చెబుతున్నా రు. నేరుగా వే బ్రిడ్జీ లో కాంట వేయించి ఆ చార్జీలను కూడా రైతులే చెల్లిస్తూ, ప్రైవేటు వ్యాపారికి చెందిన స్థలంలో అన్లోడ్ చేస్తున్నామని, అయినప్పటికీ ఇతర చార్జీల పేరుతో కోతలు పెడుతుండడంతో అటు తగ్గించి రెండు విధాలుగా తాము నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్న దాతలు పేర్కొంటున్నారు.

# సెలవులొచ్చేశాయ్..

**హైదరాబాద్/విజయవాడ, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 22:** విద్యార్థులకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ శుభవార్త అందించింది. తెలుగు రాష్ట్రాల్లోని స్కూళ్లకు నేటి నుండి వేసవి సెలవులను పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. అకడమిక్ కేలండర్ ప్రకారం వెల్లడించిన ఈ సెలవులు పూర్తయిన అనంతరం జూన్ 12న స్కూల్స్ రీఓపెన్ చేయనున్నారు. సెలవుల సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని ప్రజలకు జాగ్రత్తలు సూచించారు. చెరువులు, బావులు, కాలువల వద్ద ఈతకు వెళ్లి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జిల్లా విద్యాధికారులకు విద్యాశాఖ పలు కీలక సూచనలు జారీ చేసింది.విద్యా సంవత్సరం ముగిసేలోపు అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు సమ్మర్ సీజన్‌లో భద్రతా చర్యలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిం చాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యంగా పెద్దల పర్యవేక్షణ లేకుండా పిల్లలు బావులు, నదులు, చెరువులు, కాలువల వద్దకు వెళ్లకూడదని విద్యార్థులకు స్పష్టం చేయాలని సర్క్యులర్‌లో సూచించింది. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయం త్రం 4 గంటల వరకు ఎండలో బయట తిరగకూడదని, తిరిగితే వచ్చే అనారోగ్య సమస్యలను విద్యార్థులకు వివరించాలని పేర్కొంది. పాఠశాల నోటీసు బోర్డులపై భద్రతా నియమాలను విధిగా ప్రదర్శించ డంతో పాటు, తల్లిదండ్రులకు కూడా అవసరమైన సూచనలు చేయా లని ఏపీ స్కూల్ విద్యాశాఖ తెలిపింది. సెలవుల్లో పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని, ఎండ వేడి నుండి వారిని రక్షించుకో వాలని.. అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరింది. విద్యార్థుల భద్రత దృష్ట్యా ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు పెంచబోం..

**న్యూఢిల్లీ:** దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయంటూ గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ స్పష్టత ఇచ్చింది. ఈ వార్తలను పూర్తిగా ఖండిస్తూ, సామాన్యులపై ఇంధన భారాన్ని మోపే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదని స్పష్టం చేసింది. ఇంధన ధరల పెంపుపై వస్తున్న వార్తలు కేవలం పుకార్లు మాత్రమేనని మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ఆలోచన గానీ, ప్రతిపాదన గానీ ప్రస్తుతానికి ప్రభుత్వం దగ్గర లేదు. ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు' అని అధికారికంగా వెల్లడించింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, గత నాలుగేళ్లుగా దేశీయం గా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచకుండా నియంత్రించిన ఏకైక దేశం భారత్ అని మంత్రిత్వ శాఖ గర్వంగా ప్రకటించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇతర భౌగోళిక ఉద్రిక్తతల వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, భారత ప్రభుత్వం పౌరులపై భారం పడకుండా పన్నుల తగ్గింపు, ఇతర చర్యల ద్వారా ధరలను స్థిరంగా ఉంచగలిగిందని ట్వీట్ చేసింది. ప్రస్తుతం దేశం లోని వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో, ఇంధన ధరల పెంపు వార్తలు వాహనదారుల్లో ఆందోళన కలిగించా యి. అయితే, కేంద్రం ఇచ్చిన ఈ క్లారిటీతో సామాన్యులకు, రవాణా రంగానికి పెద్ద ఊరట లభించినట్లయింది. భవిష్యత్తులో కూడా అంతర్జాతీయ ఒడిదుడుకుల నుంచి పౌరులను రక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పెట్రోలియం శాఖ హామీ ఇచ్చింది.

# అటు ఎండ.. ఇటు వాన..

(మొదటి పేజీ తరువాయి)

మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెలాఖరు వరకు ఈ పరిస్థితు లు ఇలాగే కొనసాగే అవకాశం ఉన్నదని.. ప్రధానంగా సాయంత్రం ఉష్ణోగ్రతలు తగ్గి, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురు స్తాయని అధికారులు తెలిపారు. మరో మూడు రోజులపాటు హైదరా బాద్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, భద్రాద్రి-కొత్తగూ డెం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నదని వెల్లడించారు. మధ్యాహ్నం సమయంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 44 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి.

## రేపు ఈ జిల్లాల్లో వర్షం..

ద్రోణి, క్యుములోనింబస్ మేఘాల ప్రభావం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా రేపు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రేపు నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికా రాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో ఎండ తీవ్రత ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది.


# తిరుపతిలో తీవ్ర విషాదం

**తిరుపతి, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 23:** తిరుపతి జిల్లా నారాయణవనం మండలం వెంకటకృష్ణ పాలెం గ్రామం చాకలి వీధిలో మోహన్ అనే వ్యక్త తన తల్లి చంద్రకళ(65), భార్య హరిత(33), కొడుకు కౌశిక్(14), కూతురు హరిణి(12)తో కలిసి నివాసం ఉంటున్నాడు. హరిత ఇంటి వద్ద టైలరింగ్ చేస్తుం డగా, హరిత సోదరుడు బాలకృష్ణతో కలిసి మండల కేంద్రంలో సిమెంట్ షాపు నడిపిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం భోజనం తెస్తానని ఇంటికి వెళ్లి ఎంతకూ తిరిగి రాకపోవడంతో, ఇంటికి వెళ్లి చూడగా విగతజీవులుగా పడి ఉన్న హరిత, చంద్రకళలను గుర్తించి బాలకృష్ణ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. మోహనే వారిని చున్నీ తో మెడ బిగించి హత్య చేశాడని పోలీసులు గుర్తించారు. ఆదే రోజు మధ్యాహ్నం పాఠశాలకు వెళ్లి తన మామ చనిపోయాడని పిల్లలను తీసుకెళ్లి ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో, సాంకేతిక పరిజ్ఞానంతో మోహన్ ఆచూకీ కోసం పోలీసులు వెతికారు. పిల్లలను తన ద్విచక్ర వాహనంపై అనేక ప్రాంతాల్లో తిప్పి రాత్రి 7:15 గంటలకు పుత్తూరు మండలంలోని వేపగుంట రైల్వే స్టేషన్ సమీపంలో వాహనం ఆపి, ఒక్కసారిగా పట్టాలపై మోహన్ం తల పెట్టాడు. చనిపోవద్దని ఎంత వేడుకున్నా స్పందించకపోవడంతో తండ్రిని పక్కకు లాగే ప్రయత్నం చేసే క్రమంలో 100 కిలోమీటర్ల వేగంతో వచ్చిన రైలు ఢీకొని తండ్రి, పిల్లలు అక్కడికక్కడే మృతి చెందారు.

# యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

## 11మంది సజీవ దహనం

**మీర్జాపూర్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 23:** ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని మీర్జాపూర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషాద కర ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ప్రమాదం బుధవారం రాత్రి డ్రమ్మండ్‌గంజ్ ప్రాంతంలోని బర్కా మోడ్ సమీపంలో జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, కొండ దిగువ దారిలో వెళ్తున్న ఒక ట్రక్ అకస్మాత్తుగా బ్రేక్ ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి ముందున్న వాహనాలను ఢీకొట్టింది. ఈ క్రమంలో ఒక కారు, బొలెరో వాహనం మరియు మరో ట్రైలర్‌ను ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం సంభవించింది. ఢీకొన్న వెంటనే బొలెరో మరియు కారు వాహనాల్లో మంటలు చెలరేగి అందులో ప్రయాణిస్తున్న వారు బయటకు రావడానికి అవకాశం లేకుండా పోయింది.




# 26 న ఆదర్శ కాలనీలో శ్రీ గాయత్రి పొదుపు సంఘం 26వ వార్షిక సర్వసభ్య సమావేశానికి సభ్యులకు ఆహ్వానం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 23 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం, అత్తాపూర్ సర్కిల్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో ఉన్న శ్రీ గాయత్రి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం (పరిమిత) 26వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం ఈ నెల 26వ తేదీ (ఆదివారం) నిర్వహించనున్నట్లు సంఘం కమిటీ ప్రతినిధులు తెలిపారు. కాలనీలోని సంఘ కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 10:00 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుంది. ఈ సమావేశంలో గడిచిన ఆర్థిక సంవత్సరానికి (01 ఏప్రిల్ 2025 నుండి 31 మార్చి 2026 వరకు) సంబంధించిన వసూళ్లు, చెల్లింపులు, మరియు ఆదాయ-వ్యయాల వివరాలను సభ్యుల ఆమోదానికి ఉంచనున్నారు. అలాగే, సంఘం యొక్క ఆస్తులు-బాధ్యతల పట్టికను ధ్రువీకరిం చడంతో పాటు, సభ్యుల పొదుపులపై వడ్డీ చెల్లింపుల అంశంపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. వార్షిక నివేదికల ఆమోదం అనంతరం, సంఘం యొక్క నూతన పాలక వర్గ ఎన్నికలను నిర్వహించనున్నారు. అనంతరం అధ్యక్షుల అనుమతితో ఇతర అంశాలను చర్చించనున్నారు. సమావేశాన్ని విజయవంతం చేసేందుకు సభ్యులందరూ సకాలంలో హాజరుకా వాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. కాగా, కార్యక్రమం ముగిసిన తర్వాత సభ్యులందరికీ భోజన ఏర్పాట్లు చేసినట్లు ప్రతినిధులు వెల్లడించారు.

# అరుణ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కార్తీక్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 23 ( వార్త వేదిక సూర్య ) :



బుద్వేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు అరుణ రెడ్డి నివాసానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి విచ్చేసి ఆ కుటుంబాన్ని పరామ ర్శించారు. నాలుగు రోజుల క్రితం అరుణ రెడ్డి పెద్ద కుమారుడు అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ సమాచారం అందుకున్న కార్తీక్ రెడ్డి, గురువారం వారి నివాసానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. పుత్ర శోకంతో ఉన్న అరుణ రెడ్డికి ధైర్యం చెబుతూ, ఆ భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో తాము మరియు పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో కార్తీక్ రెడ్డితో పాటు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, యూత్ అధ్యక్షులు రఘు యాదవ్, నాయకులు మహేష్ రెడ్డి, ప్రవీణ్, క్రాంతి, నరేష్, శేఖర్, కృష్ణ తదితరులు అరుణ రెడ్డిని పరామర్శించిన వారిలో ఉన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి: మాజీ కార్పొరేటర్ బుర్ర సాగర్ గౌడ్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 23 ( వార్త వేదిక సూర్య ) :



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో గల విజయలక్ష్మి గణపతి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 26న (ఆదివారం) నిర్వహించనున్న 'హిందూ సమ్మేళనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 20వ వార్డు మాజీ కార్పొరేటర్ బుర్ర సాగర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైందవ సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఇంటి నుండి హిందూ సోదర సోదరీమణులు ఈ శంఖారావానికి కదలి రావాలని కోరారు. సమాజంలో ఐక్యత, సోదర భావం పెంపొందించడమే ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రతి బస్తీ, కాలనీలోని కళాకారులకు ఈ సమ్మేళనం ద్వారా ఒక వేదికను ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా మన సంస్కృతిని దేశ విదేశాలకు చాటి చెప్పవచ్చని సాగర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి యువత, మహిళలు, పెద్దలు ఉప్పెనలా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సభ ఏర్పాట్ల కోసం తాను అహర్నిశలూ కృషి చేస్తున్నానని, ప్రతి హిందూ బంధువు బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు

# బిజెపి ఆధ్వర్యంలో కార్గే దిష్టిబొమ్మ దగ్ధం




చౌటుప్పల్ ఏప్రిల్ 23 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ నేషనల్ హైవే- 65 ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా చౌటుప్పల బస్ స్టేషన్ వద్ద అండర్ పాస్ నిర్మాణం కొరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గతంలో నిరసన కార్యక్రమాలు చేసి నేషనల్ హైవే అధికారులకు మరియు కేంద్ర మంత్రి నితిన్ గడ్గరి వినతి పత్రాలు అందజేయడంతో స్పందించిన అధికారులు బస్టాండ్ సమీపంలో అండర్ పాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వటంతో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో రహదారుల కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్గరి మరియు ఈ అండర్ పాస్ మంజూరు కి సహకరించిన బిజెపి నాయకులు డాక్టర్: గంగిడి మనోహర్ రెడ్డి కి పాలాభిషేకం చేసి అధికారులు శివశంకర్ మరియు సిఎస్ రావు భారతీయ జనతా పార్టీ నుంచి అభినందనలు తెలియజేశారు.

జాతీయ రహదారులు నిర్మాణం చాలా కాలం పడుతుంది. కాబట్టి దాన్లో తల దూర్చొద్దని చెప్పిన కాంగ్రెస్. , బిఆర్ఎస్ మరియు వారి అనుబంధ పార్టీ నాయకులు నేడు మా వల్ల వచ్చిందని చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు.

అదేవిధంగా వలిగొండ నాగారం చౌటుప్పల్ రోడ్డు గత రెండు సంవత్సరాల నుండి పనులు నత్తనడక నడుస్తూ నేడు పూర్తిగా పని ఆపినారు స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు ఆ రోడ్డుపై దృష్టి పెట్టి వెంటనే పూర్తి చేయాలని బిజెపి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసిన శిలాఫలకం నుండి నిరసన ర్యాలీజేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఎమ్మెల్యే వెంటనే ఈ రోడ్డు పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే గత కొంతకాలం నుండి నిరాశ నిస్పృహతో అనాలోచిత రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడే విధానాన్ని బిజెపి ఖండిస్తూ

భారత ప్రధాని నరేంద్ర మోడీ ని ఉగ్రవాదిగా వర్ణించిన దానికి నిరసనగా కార్గే దిష్టిబొమ్మను చౌటుప్పల్ పట్టణంలో దహనం చేయనైనది

దేశంలో శాంతిభద్రతలు క్షీణించే విధంగా ఒక వర్గం వారికి అనుకూలంగా మెజార్టీ ప్రజలను అవమాన పరుస్తూ మాట్లాడే కర్గే పై నాన్బేలబుల్ కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైల్లో పెట్టాలని వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్



చేయాలని అదేవిధంగా భారత జాతికి క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది

ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఆలే చిరంజీవి రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ దిండు భాస్కర్ 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ గుజ్జుల సురేందర్ రెడ్డి. రెడ్డి బాయ్ సర్పంచ్ నందగిరి వెంకటేశం గౌడ్ ఊడుగు వెంకటేశం గౌడ్ పోలోజు శ్రీధర్ బాబు కంది లక్ష్మారెడ్డి ఉబ్బు బిక్షపతి కడారి ఐలయ్య పబ్బతి శేఖర్ గంట్ల బుచ్చిరెడ్డి. గుర్రం రవీందర్ తేలుకుంట్ల శ్రీధర్. రాధారపు సత్తయ్య పోలపల్లి ముత్తయ్య. గోషిక నీరజ హల్మాస్పేట గౌతమ్ గోషిక పురుషోత్తం కంచర్ల వెంకటరెడ్డి. కాసోజు గోపి. గుండెబోయిన వేణు వంగాల రమాకాంత్. కానుగు కొండల్. రాజపేట అశోక్. ఎల్లంకి పాండు. వరగంటి భాను. కానుగు శేఖర్ బత్తుల రాజశేఖర్. గుండెపల్లి వెంకటరెడ్డి. కాసోజు కనకాచారి. అంతటి నరేష్. పందుల శరత్. కొయ్యడ స్వామి. పోలోజు భాస్కరాచారి. గుండెబోయిన లింగస్వామి బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్‌వాడీ 'పట్టభద్రుల' సందడి







## మురిసిన తల్లిదండ్రులు!

## కాటేడాన్ బాబుల్ రెడ్డి నగర్‌లో ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే'

## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా వేడుకలు..

## అంగన్‌వాడీ అనిత ఆధ్వర్యంలో నిర్వహణ

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 23 ( వార్త వేదిక సూర్య ) :

ప్రతి విత్తనంలోనూ ఒక మహావృక్షం దాగి ఉంటుంది.. దానికి సరైన సంరక్షణ, నీరు, వెలుతురు అందిస్తేనే అది ఫలాలను ఇస్తుంది. అదే విధంగా, ప్రతి బిడ్డలోనూ ఒక గొప్ప మేధావి ఉంటాడు. ఆ మేధస్సుకు పదును పెట్టి, వారిని సమాజానికి ఆణిముత్యాలుగా తీర్చిదిద్దే తొలి 'గురుకులం' అంగన్‌వాడీ అని కాటేడాన్ బాబుల్ రెడ్డి నగర్ కేంద్రం నిరూపించింది. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ అంగన్‌వాడీ కేంద్రం-2లో అంగన్‌వాడీ అనిత నేతృత్వంలో నిర్వహించిన 'గ్రాడ్యుయేషన్ డే' కేవలం ఒక వేడుక కాదు.. అది ఆ చిన్నారుల ఆత్మవి శ్వాసా నికి దక్కిన గౌరవం.నల్లటి గౌన్లు ధరించి, పట్టాలు అందుకుంటున్న ఆ పసిహృదయాల కళ్లలో కనిపించిన మెరుపు, వారు భవిష్యత్తులో సాధించబోయే గొప్ప విజయాలకు నాంది పలికింది. మేము ప్రభుత్వ బడి పిల్లలం కాదు.. రేపటి తరాన్ని శాసించే విజేతలం అని ఆ చిన్నారుల చిరునవ్వులు చాటిచెప్పాయి. బిడ్డకు అక్షరం నేర్పడమే కాదు, ఆరోగ్యవంతమైన ఆహారం అందించడం కూడా ఒక సంస్కారమే. ఈ క్రమంలో నిర్వహించిన అన్నప్రాశన వేడుక అందరినీ కదిలించింది. ఆరోగ్యవంతమైన సమాజం ఆరోగ్య వంతమైన పిల్లల నుండే మొదలవుతుందని ఈ సందర్భంగా సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ హిమ బిందు మాట్లాడుతూ, ప్రాథమిక దశలో పిల్లల అభ్యసన నైపుణ్యాలు వారి జీవితకాల ఎదుగుదలకు ఎలా దోహదపడతాయో వివరించి స్ఫూర్తిని నింపారు. అంగన్‌వాడీ టీచర్లు మాధవి, లక్ష్మి, రత్న, భానుప్రియ, సంగీత, వరలక్ష్మి తమ నిరంతర కృషితో చిన్నారులను ఎలా తీర్చిదిద్దారో చూసి తల్లిదండ్రులు గర్వపడ్డారు. గర్భిణీలు, బాలింతలు మరియు తల్లుల సమక్షంలో జరిగిన ఈ వేడుక, అంగన్‌వాడీ కేంద్రాలపై సమాజంలో ఉన్న గౌరవాన్ని మరింత పెంచింది. "మొక్కై వంగనిది మానై వంగునా" అనే నానుడిని నిజం చేస్తూ, చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఈ అంగన్‌వాడీ బృందానికి అభినందనలు తెలిపారు.



# మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేసిన మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, ఎప్రిల్ 23(వార్త వేదిక సూర్య)

భారత ప్రధాన నరేంద్ర మోదీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా గురువారం కుమ్మరిగూడ కమాన్ నందు మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నరేంద్ర మోదీ కి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులున్నారు

# హామీలు గాలికి.. చర్చలు అట్టహాసం

రోడ్డున పడ్డ ఆర్టీసీ కుటుంబాలు

- కమిటీల పేరుతో కాలయాపన

ఇంకెన్నాళ్లు? గాజుల నరేష్ యాదవ్ నిలదీత

- డ్రైవర్ల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే!

- స్తంభించిన రవాణా.. ప్రైవేట్ దందా: పట్టించుకోని పాలకులు



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 23 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రవాణా రంగంపై 'సమ్మె' పిడుగు పడింది. ఎన్నికల వేళ తీపి మాటలతో కార్మికులను నమ్మించిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక వారిని నట్టేట ముంచింది. 32 ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం రెండో రోజుకు చేరింది. చర్చల పేరుతో పిలిచి, కాలయాపన చేస్తూ కార్మికులను అవమానించడమేంటని యావత్ కార్మిక లోకం గర్జిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 90కి పైగా డిపోల్లో బస్సులు కదలకపోవడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా పక్షవాతం పట్టినట్లయింది. మార్చి 13న సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఏప్రిల్ 21న జరిగిన చర్చలు కేవలం కంటితుడుపు చర్యగానే మిగిలాయి. "మరింత సమయం కావాలి" అంటూ అధికారులు చెబుతున్న కుంటిసాకులు కార్మికుల ఆగ్రహానికి ఆజ్యం పోశాయి. విలీనం ఊసే లేదు.. వేతన సవరణ జాడే లేదు.. ఇలాంటి పరిస్థితుల్లో సమ్మె తప్ప తమకు మరో మార్గం లేదని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ పోరాటానికి మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాజుల నరేష్ యాదవ్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నారు, ఇవి ఆత్మహత్యలు కావు.. ప్రభుత్వ హత్యలే!అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓట్ల కోసం అబద్ధపు హామీలిచ్చి ఇప్పుడు కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడటం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి వెంటనే డిమాండ్లను పరిష్కరించాలన్నారు.ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రైవేట్ వాహనదారులు సామాన్యులను నిలువునా దోచుకుంటున్నారు. ఆటోలు, ప్రైవేట్ బస్సుల్లో మూడు రెట్లు అదనంగా చార్జీలు వసూలు చేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. పల్లె వెలుగు బస్సులు రోడ్డు మీద లేకపోవడంతో పల్లెలు కన్నీరు పెడుతున్నాయి. ప్రభుత్వం ఇప్పుడైనా స్పందించి కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కారం చెయ్యాలని గాజుల నరేష్ యాదవ్ ప్రభుత్వం కు డిమాండ్ చేశారు.

# రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడమే మన లక్ష్యం

**ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**మండల, గ్రామ స్థాయి కమిటీలను బలోపేతం చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్**

**నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం**




నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా జిల్లా, మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పార్టీకి కట్టుబడి ప్రజలకు సేవ చేసే వారికి అవకాశాలు ఇస్తామని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ మన ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి అభివృద్ధి మాత్రం చేయలేదని అన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రస్తుత ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. రానున్న ఏ ఎన్నికకైనా నకిరేకల్ నియోజకవర్గం లో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2029 లో రాహుల్



గాంధీ ని దేశ ప్రధానిగా చేయడమే మన లక్ష్యమని అన్నారు. మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ.. అసంబ్లీ ఎన్నికల్లో వేముల వీరేశం కి అధిక మెజారిటీతో గెలిపించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెలుతు, నిత్యం ప్రజల్లో ఉండే గొప్ప నాయకుడు వీరేశం అని కొనియాడారు. పార్టీ ఆదేశాల మేరకు మండల, గ్రామ స్థాయి కమిటీలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో వచ్చే ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత , బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మార్కెట్ చైర్మన్లు గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, నర్రా వినోద-మోహన్ రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజిత-శ్రీనివాస్, చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత-రమేష్, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )

నకిరేకల్ మండలం నెల్లిబండ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని లారీల కొరత రాకుండా, లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎక్కువ రోజులు కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండకుండా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.




# ఊపిరితిత్తుల, వంశపారంపర్య క్యాన్సర్ల పెరుగుదల

**- ముందస్తు పరీక్షలు కీలకం**

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )

ధూమపానం చేయని వారిలో, యువతలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, వంశపారంపర్య క్యాన్సర్లు కూడా ఆందోళన కలిగిస్తున్నాయని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ నిపుణులు తెలిపారు. జీవనశైలి మార్పులు, పర్యావరణ కారకాలు, జన్యు ఉత్పరివర్తనలు దీనికి ప్రధాన కారణాలు. ఎన్. జి. ఎస్, పి.సి.ఆర్ వంటి అధునాతన పరీక్షలతో జన్యు ఉత్పరివర్తనలను ముందుగానే గుర్తించవచ్చు. లిక్విడ్ బయాప్సీ అనే సాధారణ రక్త పరీక్షతో ప్రమాదం ఉన్న కుటుంబ సభ్యులకు కూడా ముందస్తు స్క్రీనింగ్ సాధ్యమవుతుంది. టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి చికిత్సలు మనుగడ రేటును, జీవన నాణ్యతను మెరుగుపరుస్తున్నాయి. ఈ సందర్భంగా కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, యశోద హాస్పిటల్స్ డా. హరీష్ కాంచర్ల మాట్లాడుతూ.. "యువత, ధూమపానం చేయని వారిలో కూడా కేసులు పెరుగుతున్నాయి. అధునాతన పరీక్షలు, చికిత్సలతో వ్యక్తిగతీకరించిన వైద్యం అందించగలుగుతున్నాం. లక్షణాలు రాకముందే స్క్రీనింగ్ చేయడం వల్ల ఫలితాలు మెరుగవుతాయి" అని అన్నారు. క్యాన్సర్ కుటుంబ చరిత్ర ఉన్నవారు జన్యు సలహా, సకాల స్క్రీనింగ్ చేయించుకోవాలని యశోద హాస్పిటల్స్ సూచిస్తోందని అన్నారు.

యశోద గ్రూప్ 3 దశాబ్దాలుగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని,సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్‌పేట్, హైటెక్ సిటీలలో 4000 పడకలతో 4 ఆసుపత్రులు. అత్యాధునిక సాంకేతికత, నిపుణులతో సరసమైన ఖర్చులో ప్రపంచ స్థాయి వైద్యం అందుబాటులో ఉందని అన్నారు. వివరాలకు వినోద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ 9063815098 ను సంప్రదించాలన్నారు.

# నగర అభివృద్ధి కి, శుభ్రతకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యం

**మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర**



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం, సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మేయర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ గురువారం డివిజన్ నెం. 23, హిందూపూర్ వైకుంఠధామాన్ని సందర్శించారు. మొదటగా, డివిజన్ నెం. 23 లో రోడ్డు సమస్యపై వచ్చిన ఫిర్యాదును కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, ఇరు పక్షాల పత్రాలను సమగ్రంగా పరిశీలించి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి, కమిషనర్ హిందూపూర్ వైకుంఠధామాన్ని సందర్శించి అక్కడి పరిశుభ్రత, నిర్వహణ పరిస్థితులను సమీక్షించారు. సమాధి స్థలాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటరీ జవాన్లు క్రమం తప్పకుండా శుభ్రపరిచే పనులు నిర్వహించాలని శానిటరీ సూపర్వైజర్‌కు ఆదేశించారు. అలాగే, వైకుంఠరథాల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. ఇంజినీరింగ్ సిబ్బందికి వైకుంఠధామంలో విద్యుత్ సదుపాయం కల్పించడం, వైకుంఠరథాలను భద్రపరచడానికి షెడ్ నిర్మించడం, ప్రజలకు సౌకర్యవంతంగా ఉపయోగపడే విధంగా అన్ని అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని కమిషనర్ స్పష్టం చేశారు. వైకుంఠరథాల సరైన నిర్వహణ, వినియోగం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నెం. 23 కార్పొరేటర్ శ్రీ మొహమ్మద్ మహబూబ్ అలీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. అశోక్ అసిస్టెంట్ ఇంజినీర్ దిలీప్, టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ అధికారి అబ్దుల్ రెహ్మాన్ , శానిటరీ సూపర్వైజర్ గడ్డం శ్రీనివాస్ , శానిటరీ జవాన్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు. నగర అభివృద్ధి కి, శుభ్రతకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, ఏవైనా సమస్యలు ఉంటే మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని కమిషనర్ కోరారు.

# ఆర్ టీ సి కార్మికుల సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు




నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ రాష్ట్రంలో ఆర్ టీ సి కార్మికులు చేస్తున్న సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ తెలిపారు. గురువారం జరిగిన డివైఎఫ్ఐ నల్గొండ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వ హాయంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతు తెలిపి, ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా అని చెప్పి, నేడు గద్దెనెక్కి వారి సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య, ఏదైతే గతంలో మీరు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారో ఆ హామీని అమలు చేయాలి .అదేవిదంగా ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రభుత్వపరంగా నడిపించాలి. ఆర్టీసీ కార్మికులు కొత్తగా కోరికలు ఏమీ కోరడం లేదు గతంలో ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేసి ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలి భవిష్యత్తులో ఆర్టీసీ కార్మికులు తమ హక్కుల కోసం జరిగే పోరాటంలో డివైఎఫ్ఐ పాల్గొంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు పోకల శశిధర్, నాయకులు బాలరాజు, ఆంజనేయులు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేయాలి**

**సిఐటీయు జిల్లా కార్యదర్శి ఎండి సలీం**

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )



ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్గొండ బస్టాండ్ లో నిరవధికంగా కొనసాగే సమ్మెలో రెండో రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ సమ్మెకు సిఐటియు పూర్తి మద్దతు తెలియజేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు కార్మికుల వెన్నంటి ఉండి పోరాడుతుందని అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ పరిరక్షణకై కార్మికులు సమ్మె చేసేటప్పుడు కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాలను సందర్శించి అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని తమ మేనిఫెస్టోలో పొందుపరిచి ఇచ్చిన హామీని మరిచిందని అన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించేదానికన్నా ఆర్టీసీని ప్రైవేటు పరం చేయడంలో ప్రభుత్వం అధిక చొరవ చూపుతుందని ప్రజా పాలనలో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పడం బాధాకరమని అన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీలతో మరొక మారు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన సమ్మె పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ కార్మిక సమస్యల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి సాచివేత ధోరణి సరైనది కాదని రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ శాఖ మంత్రివర్యులు సమ్మె విరమిస్తేనే చర్చలు జరుపుతామనడం విడ్డూరమని ఇది నియంతృత్వ ధోరణి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూనే గత ప్రభుత్వం మాదిరిగా కార్మిక ఉద్యమాలను అణిచివేసే వైఖరి ప్రదర్శిస్తుందని సంవత్సరాల తరబడి సమస్యలు పరిష్కారం కోసం కార్మికులు ఎదురుచూస్తున్న కార్మికులకు పోరాటం తప్ప మరో దారి లేదని పాలకులు గ్రహించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించి బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కార్మికులను రెచ్చగొట్టడం సరైనది కాదని అన్నారు. విద్యుత్తు ఎయిర్ బస్సుల డ్రైవర్లు సమ్మెకు మద్దతు తెలియజేయాలని ఆర్టీసీ పరిరక్షణకై జరిగే ఈ పోరాటంలో ప్రజలు మేధావులు ఇతరులు కలిసి రావాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ,డిపో కార్యదర్శి షేక్ గులాం రసూల్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆవుట రవీందర్,ఉపాధ్యక్షులు లకపాక రాజు సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ ఆర్టీసీ జేఏసీ నాయకులు భువనగిరి నరేందర్ ఎన్ ఆర్ సి రాజు చంద్రయ్య యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ పట్టణంలోని సెయింట్ ఆల్ఫెన్సెస్ స్కూల్లో షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా వారి వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రిన్సిపల్ రెవెరెన్ బ్రదర్ హృదయ్ కుమార్ రెడ్డి మరియు రెవెరెన్ బ్రదర్ సెబాస్టియన్ వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో పిఇటి టీచర్లు జి. జయంత్ కుమార్, బి. అంబ్రోస్, ఎం. లక్ష్మి, ఎం. రాజు, సెయింట్ ఆల్ఫెన్సెస్ స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు. బ్లాక్ బెల్ట్ 7 వ డాన్ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకా రావు మాట్లాడుతూ ఈ వేసవి కరాటే శిక్షణ శిబిరం అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అలాగే షావలిని షోటోఖాన్ సీనియర్ ఇన్స్ట్రక్టర్ కట్ట అయోధ్య రాములు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లను అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీయే..

**- బిజెపి మహిళా మోర్చా 'అగ్రహ ఆక్రోష్ యాత్ర'లో నేతల ధ్వజం**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 23 ( వార్త వేదిక సూర్య ) :

పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు కాంగ్రెస్, యూపీఏ కూటమి పార్టీలు అడ్డుతగులుతున్నాయని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం నగరంలో నిర్వహించిన 'అగ్రహ ఆక్రోష్ యాత్ర' ఉద్రిక్తంగా సాగింది. దోమలగూడలోని ఏవీ కాలేజీ నుండి ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నేత ఎన్. రామచంద్రరావు మాట్లాడుతూ, మహిళా సాధికారత కోసం బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అయితే కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలతో మహిళలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. గోల్కొండ-గోషామహల్ జిల్లా ఇంచార్జ్ వై. శ్రీధర్ మాట్లాడుతూ, మహిళా బిల్లు విషయంలో




ప్రతిపక్షాల కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ నిరసన ప్రదర్శనకు రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి మహిళా కార్యకర్తలు, నాయకులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్లకార్డులు చేబూని కాంగ్రెస్ వ్యతిరేక నినాదాలతో ధర్నా చౌక్ పరిసరాలను హోరెత్తించారు. మహిళా రిజర్వేషన్ల సాధన కోసం బిజెపి పోరాటం ఆగదని ఈ సందర్భంగా మహిళా మోర్చా నేతలు స్పష్టం చేశారు.





## దామెరలో ఉత్సాహంగా సాగిన ఎడ్ల బలప్రదర్శన పోటీలు

నాంపల్లి, ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం దామెర గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన "తెలంగాణ గీతల బలప్రదర్శన" (ఎడ్ల పోటీలు) అత్యంత ఉత్సాహంగా సాగాయి. ఏప్రిల్ 22వ తేదీ మధ్యాహ్నం ప్రారంభమైన ఈ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గ్రామ ప్రముఖులు బహుమతులను అందజేశారు.

విజేతల వివరాలు – బహుమతి దాతలు:

మొదటి బహుమతి (రూ. 20,116/-): లి విజేత: పిల్లి వెంకన్న (అందుల)

దాత: దామెర యాదగిరి (మాజీ సర్పంచ్)

రెండవ బహుమతి (రూ. 15,116/-): లి విజేత: మండల శ్రీను – యూత్ (కాలపల్లి)

దాతలు: పెద్దిరెడ్డి మాణిక్యం రెడ్డి డ వూరే సుగ్రీవ రెడ్డి

మూడవ బహుమతి (రూ. 10,116/-): లి విజేత: మన్యం నాయక్ (గాజు తండా)

దాత: ఛత్రపతి శివాజీ సేన, దామెర

నాలుగవ బహుమతి (రూ. 7,116/-): లి విజేత: ముత్యాల శంకర్ (వెంకట పురం)

దాత: కాటగోని శంకరయ్య (ఉప సర్పంచ్)

ఐదవ బహుమతి (రూ. 5,116/-): లి విజేత: ముత్యాల శ్రీను (వెంకట పురం)

దాత: కడారి పెద్దిరాజు

ఆరవ బహుమతి (రూ. 4,116/-): లి విజేత: గుండె బోయిన నరేష్, పరశురామ్ (నెరళ్లపల్లి)

దాత: బల్సుల జగన్ (బండ దాత)

గ్రామ సంస్కృతిని, క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్థులు మరియు రైతులు చురుగ్గా పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి వేడుకలు

### భక్తిశ్రద్ధలతో పోటెత్తిన గ్రామం

నాంపల్లి ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి, మండలం దామెర గ్రామంలో అభయాంజనేయ స్వామి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ముఖ్య అతిథుల హాజరు:

ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ శోభ సహదేవ్, ఉప సర్పంచ్ శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.

శాంతిభద్రతల దృష్ట్యా నాంపల్లి ఎస్సై కే లింగారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## ఆత్మకూరులో వైభవంగా 'పోషణ మాసం' ఉత్సవం.. ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం: సర్పంచ్ బీసు ధనలక్ష్మి

యాదాద్రి భువనగిరి/ఏప్రిల్ 23,(వార్త వేధిక సూర్య):-

గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించి, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఆత్మకూరు మండల కేంద్రంలో గురువారం "పోషణ మాసం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా డి-అడిక్షన్ సెంటర్ ,న్యూ హోప్ ఆర్గనైజేషన్ మరియు ఐసీడీఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తల్లులు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన అలవాట్లే బంగారు భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ వాణిశ్రీ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. న్యూ హోప్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు శ్రీనివాసు, ఉపేందర్, శ్రీశైలము ఈ కార్యక్రమంలో పాల్గొని పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో తల్లులు, చిన్నారులు, అంగన్‌వాడీ టీచర్లు మరియు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. చిన్నారులకు అన్నప్రాశన వంటి కార్యక్రమాలు నిర్వహించి, పోషకాహార ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

# పంట కొనుగోళ్లు లేవు... కరెంట్ రాదు... యూరియా దొరకదు

### ఒక క్వింటలు తరుగు పేరుతో 8-9 కిలోలు కట్ చేస్తున్నారు

### ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటిస్తున్నాం

### మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి




నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )

హైకోర్టు లో కాంగ్రెస్ పార్టీ ఒక దురబ్బుద్ధి తో కెసిఆర్, హరీష్ రావు నూ బదనాం చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని దుస్ప్రచారం చేసారని జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ అన్నారు. నల్లగొండ బీఆరెస్ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాజకీయ దురుద్దేశం తో కాంగ్రెస్ ఎన్నికల ముందు మెడిగడ్డ బారాజ్ వద్దకు వెళ్లి ఎన్నికల్లో లబ్ది పొందింది. తర్వాత పిసి ఘోష్ కమిషన్ పేరుతో కేసీర్, హరీష్ రావు లపై అభియోగం మోపింది.

37 లక్షల ఎకరాలకి సాగునీరు అందించే కాళేశ్వరం కూలి పోయిందని అబాస్ పాలు చేసే ప్రయత్నం చేసింది.

కానీ నిన్న హైకోర్టు పీసి ఘోష్ కమిషన్ విచారణ సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా ఉన్నదని చెప్పింది.

ఘోష్ కమిషన్ ముందే గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ రాసిచ్చిన స్క్రిప్ట్ నూ రూపొందించింది. మేము అది నుంచి చెప్పిందే... హైకోర్టు నిర్ధారించింది. కాళేశ్వరం లక్ష కోట్లు వృధా అంటూ బదనాం చేసారు. కావాలని సీఎం, రాష్ట్ర మంత్రి వర్గం ఏపీ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు. మెడిగడ్డ లో రెండు పిల్లర్లు క్రాక్ వస్తే ఎల్ అండ్ టి సంస్థ బాగు చేస్తా అంటే... చేయకుండా అడ్డుకున్నారు. ఇపుడేమో సీఎం మళ్ళీ మెడిగడ్డ కు వెళ్లి బాగు చేస్తా అంటున్నారు. గత ప్రభుత్వాన్ని అబాసూ పలు చేయడానికే పీసి ఘోష్ కమిషన్ వేశారని హైకోర్టు తెల్చింది. ఆరు గ్యారంటీ లను గాలికి వదిలేసి... కాంగ్రెస్ డైవర్షన్ రాజకీయాలు చేస్తుంది. కాంగ్రెస్ కు తోడుగా బీజేపీ దొంగలు తయారయ్యారు. పార్లమెంట్ లో కేంద్ర జలవనరుల శాఖ మంత్రి అట్లానే మాట్లాడుతారు.

కాంగ్రెస్, బీజేపీ నేతలకి చెంప పెట్టులాంటి తీర్పు హైకోర్టు ఇచ్చింది. పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్టు లో డిండి లిఫ్ట్ కు రోజూ 0.5 టిఎంసి ల నీరు రావాలి.

కానీ వట్టెం నుంచీ డిండికి నీరు వచ్చే కాల్వ ఎత్తు పెంచడం వాళ్ళ జిల్లాకు తీవ్ర నష్టం జరుగుతుంది.

జిల్లా నుంచీ సంబందిత మంత్రి ఉత్తమ్ ఉన్నా... పట్టించుకోవడం లేదు. ఉత్తమ్ కీ విజ్ఞప్తి... డిండి ఎత్తిపోతాల నష్ట నివారణ చేపట్టాలి అన్నారు.

అనంతరం బండ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం చేసారు. కాళేశ్వరంనూ పక్కన పెట్టి ఆంధ్ర వాళ్ళకి నీళ్లు వదిలేసే విధంగా ప్రభుత్వ తీరు ఉన్నది.




230 టీఎంసీల నీరు అందుబాటులో ఉండేలా కాళేశ్వరం నిర్మాణం జరిగింది.తెలంగాణ రైతంగానికి సగం సాగునీరు అందేలా కెసిఆర్ కాళేశ్వరం రూపొందించారు.కాళేశ్వరం నిజంగా కూలిపోతే గంధమల్ల నుంచీ ఆలేరు ఎమ్మెల్యే నీళ్లు ఎలా ఇచ్చాడు. మూడేండ్లలో కష్ట పడి నిర్మాణం చేస్తే కెసిఆర్, హరీష్ రావు లపై దుస్ప్రచారం చేయడం తగదు. కాంగ్రెస్ వాళ్ళ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు.

అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డి..పీసి ఘోష్ నివేదిక కెసిఆర్, హరీష్ రావు ల పై చర్య తీసుకోవడం కుదరదని హైకోర్టు స్పష్టం చేయడం స్వాగతిస్తున్నాం.

చరిత్రత్మక కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ కు చెంప పెట్టు లాంటి తీర్పు హైకోర్టు ఇచ్చింది. కమిషన్ నివేదిక ప్రకారం కెసిఆర్, హరీష్ రావు లపై చర్యలు తీసుకోకూడదని స్పష్టం చేసింది. కమిషన్లు, నోటీసుల పేరుతో రాష్ట్రంలో కాంగ్రెస్ డైవర్శన్ రాజకీయాలు చేస్తుంది. తెలంగాణ పట్ల కెసిఆర్ చిత్తశుద్ధిని ఎవ్వరూ సంకించలేరు. ఆధారాలు లేని ఆరోపణలూ చట్టం ముందు నిలబడదు అని మరోసారి స్పష్టం అయింది. కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరి పై ఉన్నదని పేర్కొన్నారు. అనంతరం కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ అబద్దపు ప్రచారాలకు చెంప పెట్టు లాంటిది. హామీలను పక్కన పెట్టి కెసిఆర్ పై, హరీష్ రావు ల పై తప్పుడు ప్రచారాలతో కాలం వెల్లదీస్తుంది.

పంట కొనుగోళ్లు లేవు... కరెంట్ రాదు... యూరియా దొరకదు. రైతలను గాలికి వదిలేసారు. ధాన్యం కొనాలని జిల్లా మంత్రులకు లేదు. కేవలం కమిషన్ల పైనే శ్రద్ధ. ఆరు లక్షల టన్నుల ధాన్యం కొంటారో చెప్పాలి. కెసిఆర్ హయాంలో తరుగు పేరుతో ఎప్పుడు రైతులను మోసం చేయలేదు. ఒక క్వింటలు పేరుతో 8-9 కిలోలు కట్ చేస్తున్నారు.రేపటి నుంచీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు అండగా ఉంటాం. త్వరలో అవసరం అయితే కలెక్టరేట్ వద్ద ఆందోళనకు పిలుపునిస్తాం.

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటిస్తున్నాం. వాళ్లకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి. ప్రభుత్వంపై ఒత్తిడి చేసి ప్రజల పక్షాన పోరాడుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ జడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలూ చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ కుమార్, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )

గత మూడు నెలలుగా గ్రామాల్లో చేస్తున్న ఉపాధి హామీ పనులకు రావలసిన కూలీ డబ్బులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నలగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేసి సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ.. జనవరి నుండి గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్నప్పటికీ బిల్లులు ఇవ్వడం లేదని అన్నారు. ఉపాధి హామీ లో పనిచేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని , 200 రోజులు పని ధినాలకు పెంచాలని ఉపాధి హామీ పనికి కార్మికులను దూరం చేసే ఈ కేవైసీని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి వారు సూచించినారు. ఉపాధి హామీ పథకంలో పనిస్తున్న కూలీలకు రోజు కూలీ ఎంతనో కూడా తెలియని అయోమయ పరిస్థితులలో ఉన్నారని, రోజు కూలీ ఎంతనో తెలియజేసే పే స్లిప్పులు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా వారం వారం కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలను అడిగినప్పుడు 150 నుంచి 200 రూపాయలు ఇస్తున్నారని చెప్తున్నారని మరి ప్రభుత్వం నిర్ణయించిన 307 రూపాయలన్నా ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ – కేవైసీ వల్ల చాలామంది కూలీలు ఉపాధికి దూరమవుతున్నారనీ వెంటనే ఉపాధి హామీ ఈ- కేవైసీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో మౌలిక వసతులను కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా కూలీలకు అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ప్రభుత్వం భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు ఇస్తానన్న హామీని కూడా అమలు చేయాలని కోరారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి-జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



రెండు పూటలా ఫోటోలు తీసే విధానాన్ని , ఐ క్యాప్షన్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు పని ప్రదేశాలలో మంచినీరు టెంట్లు మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని , వడదెబ్బకు మరణించిన ఉపాధి కూలీలకు 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.

ధర్నా అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు కట్ట అంజయ్య కార్యదర్శి గోలి నరసింహ మరో 13 మంది కమిటీ సభ్యుల ను ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కట్ట అంజయ్య, కార్యదర్శి గోలి నరసింహ, వివిధ గ్రామాల నుండి ఉపాధి కూలీలు నాయకుల ఏం లింగస్వామి, ఒంటెద్దు రాణి, ఉడుదుల పుష్పలత, నకరికంటి రాధిక కత్తుల మణెమ్మ మే రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తోకల రాములు నల్ల పోతు శంకరమ్మ దర్శనం చంద్రమ్మ, పి రేణుక బి ధనమ్మ బ్రహ్మచారి ఎన్ లింగమ్మ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువులో రాణిస్తేనే మంచి భవిష్యత్

### కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

యాదాద్రి భువగిరి/వార్త వేధిక సూర్య :-

విద్యార్థులు చదువులో రాణిస్తేనే మంచి భవిష్యత్ ఉంటుందని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత – జహంగీర్ తెలిపారు.

పట్టణంలోని బోయవాడ ప్రభుత్వ ప్రథామిక పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలు గా కౌన్సిలర్ బర్రె పూజిత – జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసం, అభివృద్ధికి ఇలాంటి ప్రోగ్రామ్స్ ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఆడుతూ, పాడుతూ ఇష్టపడి చదవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యతోపాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందిస్తూ విద్యార్థులకు సమాజంలో ఎలా ఉండాలో సూచనలు చేస్తూ విద్యార్థి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అంతేకాకుండా గ్రాడ్యుయేషన్ డే అనేది ఇంతకు ముందు యూనివర్సిటీలో ఉండేదని, ఇప్పుడు ప్రీ ప్రైమరీ స్కూల్లో కూడా గ్రాడ్యుయేషన్ డే జరపడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు.

గ్రాడ్యుయేషన్ డే జరపడం చిన్నపిల్లల చదువు మీద మరింత శ్రద్ధ పెరిగి ఉన్నత చదువులు చదవడానికి ఆసక్తి కలిగిస్తుందన్నారు. చిన్నపిల్లలకు తల్లిదండ్రులు అన్నం తినిపించేటప్పుడు చందమామను చూపించేది కానీ నేడు సెల్ ఫోను చూపించి అన్నం తినిపిస్తున్నారు, సెల్ ఫోన్ లేకుండా రోజు గడవడం లేదు, తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోను వాడడం తగ్గించాలన్నారు. పిల్లలు స్కూల్ నుండి ఇంటికి వచ్చిన తర్వాత తల్లిదండ్రులు తమ సెల్ ఫోను వాడకం తగ్గించి పిల్లలతో రోజు ఒక గంట సేపు వారితో గడిపితే పిల్లల్లో మార్పు వస్తుంది అన్నారు.

పిల్లలు చదువు పట్ల మరింత ఆసక్తి పెరిగి ఉన్నత చదువులు చదవడానికి ఆసక్తి చూపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి ఆనంద్ రావు ప్రధానోపాధ్యాయులు, నంది కొండ ఉజ్వల ఎస్ జి టి, గాయపాక శోభ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, బండారు రైవర్ధన్ రిటైర్డ్ ఎంఈఓ, బర్రె క్రాంతి పేరెంట్స్ పాల్గొన్నారు.

# అంబటి నర్సయ్య స్ఫూర్తిని కొనసాగిద్దాం

## సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియేట్ సభ్యులు బండారి ఐలయ్య



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )

తొలితరం విప్లవ కమ్యూనిస్ట్, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ అంబటి నర్సయ్య 25 వ వర్ధంతి సందర్భంగా వందేళ్ల కమ్యూనిస్ట్ ఉద్యమం - సీపీఐ (యం-యల్) ఆవిర్భావం అనే అంశం పై "బహిరంగ సభ" ఇటుకల పహాడ్ గ్రామంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి అంబటి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. సభకు ముందుగా అంబటి నర్సయ్య స్మారక స్తూపం పై ఏ.ఐ.కే.ఎం.ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు అరుణాపతాకాన్ని ఆవిష్కరణ చేశారు. గ్రామం అరుణోదయ కళారూపాలతో ఊరేగింపు జరిగింది.

ఈ బహిరంగ సభకు ముఖ్య వక్తగా హాజరైన సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారి ఐలయ్య, ఏ.ఐ.కే.ఎం.ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు లు పాల్గొని మాట్లాడుతూ.. నిజాం నవాబు, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన కామ్రేడ్ అంబటి నర్సయ్య అజరామరుడు అని కొనియాడారు. నిజాం తొత్తు భూస్వామి హార్దాస్ చంద్రయ్య ప్రధాన అనుచరుడి హత్య తో 12 మందికి ఉరిశిక్ష పడిందని, ప్రజలు ఉరిశిక్షకు వ్యతిరేకంగా పోరాడి ఉరిశిక్షను రద్దు చేయించారని తెలిపారు. కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో భారతదేశంలో భూమిలేని నిరుపేదలకు లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టిందని, ఒక్క తెలంగాణ సాయుధ పోరాటం ద్వారానే పది లక్షల ఎకరాల భూమిని పంచిందని అన్నారు. దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారీ, జగీర్దార్లు గ్రామాలలో కొనసాగించిన అరాచకాలకు, దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ పోరాటం జరిపిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట విరమణతో దొరల, భూస్వాముల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని,పార్లమెంటరీ పంథా పుచ్చుకున్న సీపీఐ, సిపిఎం పార్టీలను తిరస్కరించిన కమ్యూనిస్ట్ విప్లవకారులు చారు, చండ్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వర్లు లాంటి అనేకమంది నాయకత్వంలో 1969 ఏప్రిల్ 22 న మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు వి ఐ లెనిన్ జయంతి రోజున సీపీఐ (యం-యల్) పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగింపే నక్సల్బరీ, శ్రీకాకుళం,కరీంనగర్ గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాలని అన్నారు. మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచన విధానమే పీడిత ప్రజల విముక్తికి మార్గం అని తెలిపారు. ఆదివాసీ,గిరిజన, దళిత, బహుజన ఆత్మగౌరవ పోరాటాలకు ఎర్రజెండానే స్ఫూర్తి అని అన్నారు. సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్ మాట్లాడుతూ.. ఇటుకల పహాడ్ గ్రామం విప్లవోద్యమానికి కేంద్రం అని అన్నారు. కామ్రేడ్ అంబటి నర్సయ్య వంగమర్తి, కొండారం గ్రామాల్లోని నిరు పేదలకు ధర్మకొండ భూములను పంచిపెట్టాడని అన్నారు. కామ్రేడ్ యానాల మల్లారెడ్డి, పలస బిక్షం, బూరుగు అంజయ్య ల సహచర్యంతో విప్లవోద్యమ విస్తరణకు పని చేశాడాని అన్నారు. గ్రామంలో పాము కాశీపతి, నల్ల సోమయ్య, జగదీశ్ లు పోలీస్ నిర్భందాలను అదిగమించి విప్లవ పార్టీకి అండగా నిలిచారని వీరి స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని అన్నారు. ఈ సభలో సీపీఐ (యం-యల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏ.ఐ.కే.యం.ఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, పి.ఓ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, ఏ.ఐ.కే.యం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి, న్యూడెమోక్రసీ గ్రామ నాయకులు అంబటి నర్సయ్య లు మాట్లాడగా సిలువేరు జానయ్య, రావుల లింగయ్య, వేముల శంకర్, బొమ్మిడి నగేష్, చింతల ప్రభాకర్,చారి, పవన్, అంబటి జయరాజ్, మహేష్, దావుల సోమయ్య, బండారి వీరయ్య, ఆడపు శ్రీను, అంబటి శ్రీనాద్, విజయ్, అంబటి శైలజ, సునీత, యాదమ్మ, సుజాత, పుష్ప, చింతల పద్మ, తదితరులు పాల్గొన్నారు.





# ముత్తిరెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఘన విజయం..

## ఇంటర్ ఫలితాల్లో మార్కుల పంట!

మోటకొండూరు, ఎప్రిల్ 23(వార్త వేధిక సూర్య):-

ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు తలచుకుంటే అద్భుతాలు సాధించగలరని ముత్తిరెడ్డిగూడెం జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు నిరూపించారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.బెల్లి మహాలక్ష్మి ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగంలో 981/1000 మార్కులు సాధించి పాఠశాల పేరును నిలబెట్టింది.కాటిక శిరీష ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో 978/1000 మార్కులతో ప్రతిభ కనబరిచింది.అన్నెబోయిన జయగణేష్ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 459/470 మార్కులతో టాపర్‌గా నిలిచాడు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. గఫార్ మాట్లాడుతూ.. మా పాఠశాల పూర్వ విద్యార్థులు ఇంటర్ స్థాయిలో ఇంతటి ప్రతిభ కనబరచడం తమకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన పునాది ఉంటే ఉన్నత విద్యలో రాణించడం సులభమని వారు తెలిపారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ఉపాధ్యాయులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. జయంత, జి. మంజుల, వై. పాండురంగం, బి. ఉమారాణి, ఎండి. జైనుల ఉద్దీన్, పి. పుష్పలత, కె. నాగరాజు, ఆర్. శ్రీలత మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# సౌకర్యాలు లేక ఖాళీ అవుతున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు!

## అధికారుల నిర్లక్ష్యంపై సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు ధ్వజం.

మోటకొండూరు, ఏప్రిల్ 23(వార్త వేధిక సూర్య):-



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ప్రస్తుతం మౌలిక వసతులు లేక వెలవెలబోతున్నాయి. కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం కావడంతో లబ్ధిదారులు ఇళ్లను ఖాళీ చేసి వెళ్తున్నారని సిపిఎం పార్టీ మోటకొండూరు మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో పేరుకుపోయిన సమస్యలను నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ నీళ్లు అరకొరగా వస్తున్నాయని, ఇన్చార్జులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆంజనేయులు విమర్శించారు. తాగడానికి నీళ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో 22 కరెంటు స్తంభాలు మంజూరైనప్పటికీ, విద్యుత్ అధికారులు వాటిని నాటి లైన్లు వేయడంలో ఘోరమైన నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. 40 కుటుంబాలకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి ఇళ్లలో ఉంచారని, కానీ సౌకర్యాలు లేకపోవడంతో ఇప్పటికే సుమారు 20 కుటుంబాలు ఇళ్లను ఖాళీ చేసి వెళ్లడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సందర్శించి, పెండింగ్‌లో ఉన్న విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాలనీవాసుల తరపున పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ముత్యాల సంతోష్, గంజి సంతోష్, శేఖర్, ఎత్తరి జ్యోతి, హుండాడి బాలనరసమ్మ, గిరిబోయిన సురేష్, గోరంటి నరసమ్మ, బీరకాయల రాఖీ, జయమ్మ, గిరిబోయిన సుశీల, బెల్లంకొండ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి

## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )

పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కఠోర దీక్ష, పట్టుదలతో గంగను దివి నుండి భువికి తీసుకువచ్చి ప్రపంచాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, భవితరాలకు ఆ స్ఫూర్తిని అందించాల్సిన అవసరం ఉందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. పనిలో అవరోధాలు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొని కృషి చేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని భగీరథ మహర్షిని ఉదాహరణగా చెబుతారని అన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సగర సంఘశీ తరఫున పని కల్పిస్తామన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్, రేషన్ బియ్యం వంటి సంక్షేమ పథకాలు . సగరం సంగం లోఅర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూస్తామన్నారు. అర్హులైన సగరులు పథకాల కోసం ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకోవాలని, జిల్లా స్థాయిలో పరిశీలించి, అర్హులకు ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.అలాగే నిర్మాణరంగంలో పనిచేస్తున్న సగరులు, కార్మికులు లేబర్ కార్యాలయంలో నమోదు చేసుకుంటే అనుకోని సంఘటనల సమయంలో సహాయం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.

సగరశీ సంఘం తరఫున అర్హుల జాబితా అందిస్తే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు సగర,బీసీ వెల్ఫేర్ అధికారి సంజీవయ్య, సగరం సంగం అధ్యక్షులు రవికుమార్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లెట్ల మారయ్య సగర, జిల్లా కార్యదర్శి కరుణాకర్ సగర, తదితరులు మాట్లాడారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ టిడిపి రాజ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లా సాగర సంగం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా సగర సంగం ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



## పరిసర గ్రామాల విద్యార్థులకు ఎల్ వి ఫౌండేషన్ బస్ సౌకర్యం కల్పిస్తుంది : చైర్ పర్సన్ భాస్కర్

గట్టుపల్, ఏప్రిల్ 23 వార్త వేదిక సూర్య:

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ భాస్కర్ అన్నారు. గురువారం గట్టుపల్ మండలం తేరటుపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు చిలుకూరి కేశవ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్నం భోజన సౌకర్యాలతో పాటు పేద విద్యార్థులకు ఉత్తమ వేదికగా నిలుస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు గట్టుప్పల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల తోపాటు తెరట్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు పరిసర గ్రామాల పేద విద్యార్థుల కోసం ఈ ఎల్ వి ఫౌండేషన్ ద్వారా బస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారమ్స్ అందిస్తూ నాణ్యమైన భోజనం సమకూరుస్తున్నామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. స్కూల్ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ఈ యల్ వి ఫౌండేషన్ సిద్ధంగా ఉందని అన్నారు. అదేవిధంగా నా సొంత గ్రామమైన తేరేటుపల్లి గ్రామాన్ని గతంలోనే దత్తత తీసుకున్నానని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవభావాన్ని అలవర్చుకొని ప్రజాసేవలో ముందు ఉండాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు చిలుకూరి కేశవకు ఈఎల్వి భాస్కర్ శాలువా కప్పి మెమొంటుతో పాటు భగవద్గీతను అందజేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి ఉన్నత శిఖరాలకు అధిరోహించే విధంగా విద్యను అభ్యసించిన రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు సమాజం పట్ల అపార అనుభవం ఉంటుందని,ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వచ్చిన మా ఫౌండేషన్ కు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ అమృతదేవి,ఈ ఎల్ వి ఫౌండేషన్ కన్వీనర్ అశోక్, గ్రామ సర్పంచ్ సింగం వెంకటేశం, పంచాయతీ సెక్రటరీ శివకుమార్, మాజీ ఎంపిటిసి గౌరిగేసత్తయ్య, మాజీ సర్పంచ్ మలిగేశ్రీశైలం, వీరమల్ల యాదయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ వర్కాల అశోక్, ఓర్సు నరసింహ, సింగం శేఖర్, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గాదె కవిత నరేందర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా /ఏప్రిల్ 23 /వార్త వేధిక సూర్య :-

యాదాద్రి భువనగిరి జిల్లా చెందిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు . ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు పెద్ద పీట వేసిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ అని మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలనే ఉదేశ్యంతో కేసీఆర్ మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు . సోదరి గాదె కవిత నరేందర్ రెడ్డికి హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . వారికి పార్టీలో రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు .

# బహుజన ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం

## డాక్టర్ బైరి నరేష్.

## పుట్టపాకలో అట్టహాసంగా "పూలే-అంబేద్కర్ మహనీయుల ఉత్సవాలు".

యాదాద్రి భువనగిరి జిల్లా/వార్తా వేదిక సూర్య :-



సామాజిక అసమానతలను రూపుమాపి, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు ఐక్యంగా పోరాడినప్పుడే బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యాధికారం సాధ్యమవుతుందని ప్రముఖ బహుజన మేధావి , మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బైరి నరేష్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో గురువారం రాత్రి నిర్వహించిన పూలే-అంబేద్కర్ మహనీయుల ఉత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ బైరి నరేష్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు కేవలం ఒక్క వర్గానికే పరిమితం కాదని, అవి అణగారిన అన్ని వర్గాల ఆత్మగౌరవ ప్రతీకలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూనే, బీసీ వర్గాలు తమ సామాజిక వాటా కోసం గళమెత్తాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారానే బహుజన బిడ్డలు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన స్పష్టం చేశారు.

ముదిరాజుల చరిత్రపై చైతన్యం - మహిళా స్పందన

బీసీ సామాజిక వర్గాల్లో కీలకమైన ముదిరాజుల చరిత్రను, వారి వీరత్వాన్ని నరేష్ అన్న తన ప్రసంగంలో ప్రత్యేకంగా వివరించారు. నరేష్ అన్న ప్రసంగాన్ని శ్రద్ధగా విన్న గ్రామానికి చెందిన ఒక ముదిరాజ్ మహిళ వేదికపైనే స్పందిస్తూ. "మా ముదిరాజ్ కులం యొక్క ఇంతటి గొప్ప చరిత్రను, పూర్వీకుల విశిష్టతను ఎప్పుడూ వినలేదు. మా హక్కుల గురించి ఇంత చక్కగా వివరించిన నరేష్ అన్నకు ధన్యవాదాలు" అని అభినందించారు. ఈ సన్నివేశం సభికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఎస్సీ, ఎస్టీ, బీసీల మధ్య చిచ్చు పెట్టే శక్తులను తిప్పికొట్టి, మహనీయుల బాటలో అందరూ ఒక్కటిగా నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ బహుజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు మరియు పుట్టపాక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ

**▸▸ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**





**యాదగిరిగుట్ట,ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం క్షయ వ్యాధి గ్రస్థులకు మిత్ర పథకం ద్వారా పోషకాహార కిట్లను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. ఈ కిట్లలో బియ్యం, పప్పులు, వేరుశనగలు,వంట నూనె చిరుధాన్యాలు,ఉ ంటాయి. ఇవి రోగులకు రోగనిరోధక శక్తి పెంచి 6నెలల చికిత్స సమయంలో త్వరగా కొలుకోవడానికి సహాయపడుతాయని అన్నారు. అనంతరం కాచారం గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యక్రమంలో భాగంగా టిబి ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి టిబి వ్యాధి పరీక్షలు చెస్ట్ ఎక్స్ రే, తెముడ పరీక్షలు, రక్త పరీక్షలు, బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో 152 మంది రోగులను పరీక్షించి 142 మందికి చాతి ఎక్స్ రేలు, 40 మందికి రక్ష పరీక్షలు, తెముడ పరీక్షలు చేశారు. టీబి 8 రకాల మనుషులకు తొందరగా వ్యాపిస్తుందని హెచ్ఐవి ఎయిడ్స్ కలిగి ఉన్నవారు, షుగర్ ఉన్నవారికి, అధిక రక్తపోటు, మద్యం, పొగ తాగు వారికి, పోషకాహారం లోపం ఉన్నవారికి, 60 సంవత్సరాల పైబడిన వారికి, టీబీ వ్యాధి కలిగిన వ్యక్తులతో సంబంధం ఉన్నవారికి, బిఎంఐ 18.5 కన్న తక్కువగా ఉన్న వారికి టీబీ వ్యాధి వ్యాపిస్తుందని కాచారం ప్రజలకు వివరించారు. టీబీ వ్యాధి లక్షణాలు, రెండు వారాలకు మించి దగ్గు, జ్వరము, తెమడలో రక్తం పడటం, చాతిలో నొప్పి రావడం, శ్వాస తీసుకోవడం కష్టంగా ఉండడం,బరువు తగ్గడం, గ్రంధులు వాపు మొదలగు లక్షణాలు ఉంటే యాదగిరిగుట్ట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వెంటనే పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో టీబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశామ్, డి ఎం హెచ్ ఓ మనోహర్ , డాక్టర్ వంశీకృష్, మహేష్ శ్రీ ఘన, డాక్టర్ పావని, మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, కౌన్సిలర్ మధు, కాచారం సర్పంచ్ కొండ ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బర్మ మౌనిక, సిహెచ్ వెంకటయ్య, ఈశ్వర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



**రామన్నపేట, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య) :**రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పిసి గోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ కెసిఆర్ హరీష్ రావు పై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేదని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది అని తెలియజేస్తూ కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు పల్లివాడ ఎల్లంకి సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ ఇడం శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్కే చాంద్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న నాయకులు బొడ్డు అల్లయ్య పిట్టె కృష్ణారెడ్డి జెట్టి సైదులు జాల అమరేందర్ రెడ్డి బొలుగుల కృష్ణ నల్ల సైదులు బొడ్డుపల్లి రాజు ఆవుల శ్రీధర్ కూనూరు లింగస్వామి అంతటి మల్లేశం ఎండి మోసబ్ శివరాత్రి కుమార్ గాదె లక్ష్మయ్య ఆవుల సత్తయ్య కడారి శివ వరకల మల్లేశం పావిరాల నరసింహ కర్రె శీను పండుగ వెంకన్న మెడబోయిన నరేష్ పోషబోయిన నాగరాజు కోసని అంజయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## 24న చౌటుప్పల్ జరిగే చేనేత హక్కుల సాధన సభను జయప్రదం చేయండి



**మోత్కూరు, ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య ):** చేనేత హక్కుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 24న చౌటుప్పల్ లో జరిగే చేనేత హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ చేనేత టెండర్ విధానానికి రాష్ట్ర ప్రభుత్వ తీసుకోవాల్సిన జీవో నెంబర్ ఒకటి ప్రకారం ప్రభుత్వ సంస్థలకు గురుకుల విద్యాలయాలకు కావలసిన వస్త్రాలు టెస్కో నుండి మాత్రమే కొనుగోలు చేయాలని 26 పేజీలతో కూడిన తీర్పును హైకోర్టు తీర్పు హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సమావేశంలో సహకార సంఘం మేనేజర్ వేముల నర్సయ్య, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, నాయకులు పసునూరి యాదయ్య, తాటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతి రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షణీయం

**- వంగపల్లి అంజయ్య స్వామి**



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య) :**తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అహింసా మూర్తి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు. కాచారం గ్రామంలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి మాట్లాడుతూ , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి సంవత్సరం వైశాఖ శుక్లపక్ష దశమి నాడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వమే అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు ప్రకటించడం పట్ల ఆర్యవైశ్య సంఘం తరఫున స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆర్యవైశ్య సమాజంలో ఉన్న నిరుపేదలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని, నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కార్పొరేషన్ ద్వారా నిరుపేదలకు తక్కువ వడ్డీ రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బైక్ ఎడ్లబండి డీ ఒకరికి గాయాలు



**మోత్కూరు, ఏప్రిల్ 23 (వార్త వేదికం సూర్య) :**వలిగొండ మండలం దుపెల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ ఓ పని నిమిత్తంపై గురువారం మోత్కూరుకు వస్తుండగా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఇందిరా నగర్ మూల మలుపు దగ్గరికి రాగానే ఎడ్ల బండిని పల్సర్ బైక్ డీ కొనడంతో ఎడ్ల బండి కింద పడిపోగా సాయికుమార్ కు త్రీవ గాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అతడిని 108 అంబులెన్స్ లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం . డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం శ్రీ భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ బడులే పిల్లల భవితకు బంగారు బాటలు!

**- పెద్దబావి సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు పిలుపు**



**మోటకొండూరు, ఏప్రిల్ 23(వార్త వేధిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని పెద్దబావి (శాకంపల్లి) గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు కోరారు. మోటకొండూరు మండల పరిధిలోని పెద్దబావి గ్రామంలో బుధవారం మాటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రజిత శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, వారు బట్టీ పట్టే చదువులు కాకుండా అర్థవంతమైన బోధన అందిస్తారని తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు ఆటాపాటల్లో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరవెల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాటూర్ ఉన్నత పాఠశాల గత పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిందని గుర్తు చేశారు. విద్యార్థుల స్థాయిని బట్టి ప్రత్యేక బోధన అందిస్తూ, వారు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తమ ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుగ్యాల లోకేష్ కుమార్, ఇల్లెందుల నరేందర్, గ్రామస్తులు ఉపేందర్, జోగయ్య, అశోక్, సురేష్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించిన బిజెపి



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య) :** పట్టణంలోని ఆర్టీసీ డిపో దగ్గర సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతు ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేసినప్పటికి, సమ్మె చేసినప్పటికి, ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వంలో విలీనం చేయడం అనేది ఒక కలగానే మిగిలిపోయింది. ప్రతి ప్రభుత్వం చేతిలో ఆర్టీసీ వంచనకు గురవుతుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఒక మూల స్థంభంలాగా ఉండి పోరాటం చేసినటువంటి ఈ ఆర్టీసీ దుస్థితికి కారణం గత పాలకులు, ప్రస్తుతం పాలకులే. ఆనాడు బస్సులు బంద్ చేసి జనజీవనం స్తంభింపజేసి తెలంగాణ ఉద్యమ తీవ్రతను ఢిల్లీ దాకా పోయిందంటే దానికి కారణం ఆర్టీసీ . ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లు అడిగినా కూడా గత ప్రభుత్వం వీరిని మోసం చేసింది, ఇప్పుడున్న ప్రభుత్వం అంతకుమించి మోసం చేసి యూనియన్లను నిర్వీర్యం చేసి పోరాటం చేసే హక్కును కూడా ఈ ప్రభుత్వం కాల రాస్తుంది. ధర్నా చేసే స్వేచ్ఛ, రాజ్యాంగం కల్పించడం హక్కు, ఆ ధర్నా కూడా టెంటు లేకుండా ఎర్రటి ఎండల్లో కార్మికులు పోరాటం చేస్తున్నారు. ఆ టెంట్ ను కూడా పోలీసు వారితో తీసేసి రాక్షసంగా వ్యవహరిస్తుంది ఈ ప్రభుత్వం. ఏ ఒక్క కార్మికుని కి ప్రాణ నష్టం జరిగిన ఈ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది. కావున తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన కోరికలను, డిమాండ్లను తీర్చి, విలీనం చేయాలని డిమాండ్ చేయడం చేస్తున్నాం లేనిపక్షంలో వీరుతోపాటు బిజెపి కూడా పోరాటం చేస్తుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మందోజు నరేష్ , పట్టణ కార్యదర్శిలు ఆలేటి కర్మ , దొమ్మాట ప్రభాకర్ , ఆవుల సత్యనారాయణ, సీనియర్ నాయకులు రంగసత్యం , బెలిజ అశోక్ , తాళ్ల భాస్కర్ రెడ్డి , మిర్యాల కృష్ణ , లెంకలపల్లి శ్రీనివాస్ , బోడ సురేష్ , శ్రీశైలం , సుదగాని శివ, నవీన్ , వంశీ, విజయ్, వినోద్,నరేష్, సాయి, బొమ్మ నరేష్, శ్యామ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ లో గ్రాడ్యుయేషన్ డే



**మోత్కూరు, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో బుజిలాపురం గ్రామంలోని 1,2 అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. అంగన్వాడీలలో చిన్నారులకు పౌష్టికాహారం, ఆటలు,పాటలు ఏ,బీ,సి,డి లు నెంబర్స్ నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చింతల విజయ,సునిత,ఆయా మమత ,చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

**- మండల అధ్యక్షులు చింతల నర్సయ్య**



**మోత్కూరు ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య) :** నేటి నుండి వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మోత్కూర్ మండల అధ్యక్షులు చింతల నర్సయ్య సూచించారు.గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో పిల్లలు బయట ఎక్కువసేపు గడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లకుండా చూడాలని, తాగునీరు, పండ్లరసాలు, శీతల పానీయాలు వంటి వాటిని ఎక్కువగా తీసుకునేలా చూడాలన్నారు.అదే విధంగా ఈత కొలనులు, చెరువులు, బావుల దగ్గర పిల్లలు ఆడుకునేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. విద్యుత్ పరికరాలు, రహదారుల వద్ద పిల్లలు ఆడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.సెలవులను సద్వినియోగం చేసుకునేలా పిల్లలకు పఠనం, క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలపై దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. పిల్లల భద్రతతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యతని నర్సయ్య తెలిపారు.ఈ వేసవి సెలవుల్లో పిల్లలు సురక్షితంగా,ఆరోగ్యంగా ఉండేలా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




**మోత్కూరు, ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను రాష్ట ప్రభుత్వం వెంటనే కార్మిక ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చించి సమ్మె విరమింప జేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరు మండల కేంద్రంలో సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, ఉద్యోగుల భర్తీ, కార్మికుల బకాయిల చెల్లింపులు, కార్మిక సంఘం ఎన్నికలు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజ్ తదితర 32 డిమాండ్లతో సమ్మె చేస్తున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన ఐఎస్ అధికారుల కమిటీ నాలుగు వారాల గడువు కోరడం సమ్మెను నీరుగార్చడ మేనని విమర్శించారు.ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఆర్టీసీకి ఇవ్వ వలసిన సుమారు 400 కోట్లు సంస్థకు చెల్లించాలని కోరుతున్నారని అన్నారు. ఏళ్లతరబడి కనీసవేతనాలు సౌకర్యాలు లేకుండా శ్రమ దోపిడీకి గురౌతున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేసి, ఖాళీగా ఉన్న డ్రైవర్ కండక్టర్ల నియామకాలను చేపట్టి కార్మికులపై ఉన్న పనిబా రాన్ని తగ్గించాలని,గుర్తింపు సంఘం ఎన్నికలను జరుపకపోవడం కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను కాలరాయడమేనని అ న్నారు. ప్రయాణికుల ఆర్టీసీ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే సమ్మె విరమింప చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య పాల్గొన్నారు.

## ముగిసిన కో ఆప్షన్ నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ



**మోత్కూరు, ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ కోఆప్షన్ పదవుల దరఖాస్తుల స్వీకరణ ఈనెల 16 నుంచి 23 వరకు స్వీకరించినట్లు మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ గురువారం ఒక ప్రకటన తెలిపారు. మున్సిపల్ దరఖాస్తులు మైనార్టీ కేటగిరి క్రింద 5 దరఖాస్తుల రాగా రాజకీయం అనుభవం ఉన్న, గతంలో వార్డు కౌన్సిలర్ గా, పనిచేసిన అభ్యర్థుల నుంచి మరో 6 దరఖాస్తులు మొత్తం 11 వచ్చినట్లు చెప్పారు. ఈ దరఖాస్తులను 24 నుండి 26 వరకు పరిశీలన చేసి 27న అర్హుల జాబితా ప్రకటిస్తామన్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి



**రామన్నపేట, ఏప్రిల్ 23(వార్తా వేదిక సూర్య) :** నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట గడ్డ, అనేక భూమి, కూలీ ఉద్యమాలు నడిచిన రామన్నపేట మండల కేంద్రంలో మే 18, 19 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంలోని వ్యవసాయ కార్మికుల కూలీ వాడలో మహాసభల ప్రచారం నిమిత్తం ముద్రించిన " కరపత్రం " ను సంఘం నాయకత్వం మరియు వ్యవసాయ కార్మికులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ్మా మాట్లాడుతూ 1936 లో భూమి లేని పేదలకు ప్రభుత్వ మరియు మిగులు భూములు పంచాలని, కూలీ పెంచాలని, కులవివక్షత, అంటరానితనం నిర్మూలించాలని, అసమానతలు లేని సమాజం రావాలని ఉద్దేశంతో మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మాణం చేశాడని తెలిపారు. నాటి నుండి నేటి వరకు గ్రామీణ వ్యవసాయ కూలీల, పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భూమిలేని పేదలను సమీకరించి వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉన్నదని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగాలని గ్రామాలలో పెద్ద ఎత్తున సమ్మెలు నిర్వహించి కూలీ రేట్ల పెంపులో కూడా సంఘం కీలక పాత్ర పోషించింది తెలిపారు. 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఆనాటి ప్రభుత్వం తీసుకురావడంలో వామపక్ష పార్టీలతో కలిసి అనేక ఉద్యమాలు చేపట్టిందని నర్సింహ తెలియజేశారు. అనేక పోరాటల చరిత్ర కలిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలు రామన్నపేటలో నిర్వహిస్తున్న సందర్భంలో మహాసభల జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు తగిన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య మాట్లాడుతు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల సందర్భంగా ఉపాధి రక్షణ కోసం గ్రామ గ్రామాన ప్రచార జాతాలు నిర్వహించి మే 18న వందలాది మంది వ్యవసాయ కార్మికులతో రామన్నపేటలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులతో 18 ,19న మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ బహిరంగ సభకు, మహాసభలకు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి జహంగీర్ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మేడి ముకుందం, కార్యదర్శి కందుల హనుమంతు, సిఐటియు మండల కార్యదర్శి గొరిగె సోములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గాదె నరేందర్, వ్యవసాయ కార్మికులు మేడి అంజమ్మ, మమత, చంద్రమ్మ , రాములమ్మ , గాదె పద్మ , గోర్ల అండాలు , జాన్సీ , గాదె పద్మ , బందెల ముత్యాలి , గట్టు అనిత పాల్గొన్నారు. అనంతరం ఆహ్వాన సంఘం అధ్యక్షులు, వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ కూరెళ్ళ నరసింహాచారికి గ్రామ నాయకులు ఆవనగంటి నగేష్ , చెన్ని స్వామి , బర్ల బాబురావుతో కలి మహాసభల బ్రోచర్లను అందించినారు.

యాదాద్రి భువనగిరి సంపుటి : 1 సంచిక : 328
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి శుక్రవారం, ఏప్రిల్ 24, 2026

## కురుమ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య) :** వంగపల్లి గ్రామంలో కురుమ సంఘం నూతన భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కురుమ సంఘం అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. సంఘ భవనం నిర్మాణం ద్వారా కురుమ సమాజానికి ఒక స్థిరమైన వేదిక లభిస్తుందని, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సంఘ భవనాలు సమాజ ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఈ భవన నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించడానికి సౌకర్యవంతమైన వేదిక అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రతి వర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన ఆర్టీసీ కార్మికుల సమ్మె

**కార్మికులకు మద్దతు ప్రకటించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజూ ఉధృతంగా కొనసాగుతోంది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు విధులను బహిష్కరించారు. దీంతో జిల్లాలోని బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమ్మె శిబిరాన్ని సందర్శించియాదగిరిగుట్ట డిపో వద్ద సమ్మె చేస్తున్న కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఆర్టీసీ కార్మిక జేఏసీ చేపట్టిన ఈ సమ్మెకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రవీందర్ బాధ్యతలు స్వీకరణ




**మోత్కూరు, ఏప్రిల్ 23 ( వార్త వేదిక సూర్య);** మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఆర్. రవీందర్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటిదాకా ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించిన ప్రభ జస్టిస్ ఈనెల 17న డిప్యూటేషన్ పై డిప్యూటీ సెక్రటరీగా ఇంటర్మీడియట్ బోర్డులో నియమితులయ్యారు. దీంతో లెక్చరర్లకు బుధవారం జరిగిన ప్రమోషన్ కౌన్సిలింగ్ లో ఆర్ రవీందర్ ను మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా నియమిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపాల్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమంలో హైదరాబాద్ మహబూబియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిత్రం యాదగిరి నార్కట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఎండి ఇస్మాయిల్ సీనియర్ గణిత శాస్త్ర సీనియర్ లెక్చరర్ కోటేష్ ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఏం పరశురాములు లెక్చరర్లు కే నరసింహారెడ్డి సిహెచ్ లింగస్వామి ఎం సతీష్ ఏ హరికృష్ణ ఎం మల్లికార్జున్ డి మంజుల కార్యాలయ సిబ్బంది ఎలిమినేటి నాగరాజు ఎండి జాకీర్ తదితరులు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ ను స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.




# పోస్టాఫీస్ ఖాతాల్లో రూ 2లక్షల 30 వేలు స్వాహా

- మద్యం వ్యసనాలకు బానిసైన పిఎం
- డబ్బులు జమ చేసిన తండ్రిపై చేయిచేసుకున్న పిఎం




**మోత్కూరు, ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):** పోస్ట్ ఆఫీస్ ఖాతాలో రెండు లక్షల 30 వేల రూపాయలు స్వాహా బిపిఎం చేసిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా బాపట్లకి చెందిన ద్వారకేశ్వర రెడ్డి గత కొంతకాలంగా పాటిమట్ల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (బి పి ఎం) గా పని చేస్తున్నారు. మద్యం, వ్యసనాలకు బానిసైన ద్వారకేశ్వర రెడ్డి ఇటీవల గ్రామంలోని ఆయా రైతులకి చెందిన ఖాతాల్లో పి ఎం కిసాన్, రైతు భరోసా నిధులతో పాటు, పలువురి పోస్టాఫీస్ అకౌంట్లలో రూ. 2 లక్షల 30 వేలు స్వాహా చేశాడు. గ్రామానికి చెందిన బండ బిక్షం రెడ్డి రూ 25 వేలు కురిమేటి సుగుణమ్మ చెందిన రూ. 3వేల తో పాటు మరికొంతమంది డబ్బులు స్వాహా చేయడంతో అదే గ్రామానికి చెందిన మోతె విజయ్ రెడ్డి బుధవారం ఎస్ పి ఎం కి ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో అవివాహితుడైన బి పి ఎం ద్వారకేశ్వర రెడ్డి తండ్రి కొండల్ రెడ్డికి సమాచారం అందడంతో తన కుమారుడు ఉద్యోగం పోతుందన్న బాధతో అట్టి డబ్బులను ఎస్ పి ఎం రచ్చ రమేష్ సమక్షంలో రూ. 2 లక్షల 30 వేలు ఆయా ఖాతాల్లో జమ చేశారు. ఇప్పటికే ఇలా 4,5 సార్లు ఖాతాల్లో డబ్బులు బి పి ఎం స్వాహా చేయగా తండ్రి కొండల్ రెడ్డి చెల్లించాడని తీరా తాను డబ్బులు జమ చేసినప్పటికీ తండ్రి కొండల్ రెడ్డి పై సదరు బి పి ఎం రైతులు, ఎస్ పి ఎం సమక్షంలోనే ఎందుకు డబ్బులు కట్టావు అంటూ చేయి చేసుకోవడంతో అందరూ అవాక్కయ్యారు. రైతులు స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని వెళ్తుండగా బి పి ఎం తండ్రి కొండల్ రెడ్డి వారిని అడ్డుకొని కాళ్ళు పట్టుకొని కేసు పెట్టొద్దని వేడుకున్నారు.

### పీఎం కిసాన్ డబ్బులు 25 వేల స్వాహా చేశాడు

**- బండ బిక్షం రెడ్డి పాటిమాట్ల గ్రామవాసి**



తనకు బ్యాంక్ అకౌంట్‌తో పాటు పోస్ట్ ఆఫీస్ ఖాతా ఉంది. పీఎం కిసాన్ డబ్బులు పడతావు లేవని గత మూడు సంవత్సరాల నుంచి అనుకుంటున్నా...ఇటీవల పీఎం కిసాన్ డబ్బులు పోస్ట్ ఆఫీస్ లో పడ్డాయని తెలుసుకొని బిపిఎం ను అడిగితే ఇప్పుడు అప్పుడు ఇస్తానని మాయమాటలు చెప్పాడు. ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలియపరచి గట్టిగా నిలదీస్తే గురువారం తన డబ్బులు తనకు చెల్లించాడని బిక్షం రెడ్డి తెలిపారు.

### సేవింగ్ డబ్బులు 3000 బిపిఎం రూపాయలు వాడుకున్నాడు

**- కురిమేటి సుగుణమ్మ, బిబిసేవింగ్ ఖాతాదారులు**



తన అక్కర నిమిత్తం కోసం పోస్ట్ ఆఫీసులో అప్పుడప్పుడు డబ్బులు దాచుకునే దానిని... ఈ డబ్బుల గురించి అడిగితే అప్పుడు ఇస్తా ఇప్పుడు ఇస్తా అని మా గ్రామ బిపిఎం తమను ఇబ్బందులు గురి చేసేవాడు. ఈ విషయాన్ని గ్రామస్తులు తెలియపరచి గట్టిగా అడిగితే డబ్బులు తన డబ్బులు గురువారం చెల్లించారని సుగుణమ్మ తెలిపింది.

### అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బిపిఎంను సస్పెండ్ చేయాలి

**- కురి మేటి యాదయ్య**
**సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి**



పాటి మట్ల బిపిఎం పోస్ట్ ఆఫీస్ లో గ్రామ ప్రజలు సేవింగ్ ఖాతాలు పీఎం కిసాన్ డబ్బులను మద్యానికి బానిసై తన సొంతానికి వాడుకుంటున్న బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ద్వారాకేశ్వర రెడ్డి ని తక్షణమే సస్పెండ్ చేయాలి. విధి నిర్వహణలో ప్రతినిత్యం మద్యం తాగి వస్తున్నాడు. ఇలాంటి బీపీ ఉ ండటం వల్ల గ్రామస్తులకు ఏం ఉపయోగం లేదు. అక్రమాలు పాల్పడుతున్న ఈ బిపిఎం పై ఉన్నతాధికారులు స్పందించాలి.

## కాంగ్రెస్ నాయకులకు మహిళల గురించి మాట్లాడే అర్హత లేదు!

- గత చరిత్రను ఒకసారి చూసుకోండి
- బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర ధ్వజం



**యాదాద్రి భువనగిరి/వార్త వేదిక సూర్య :** బీజేపీపై విమర్శలు చేసే ముందు కాంగ్రెస్ మహిళా నాయకులు తమ పార్టీ గత చరిత్రను, మహిళల పట్ల వారు వ్యవహరించిన తీరును ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర హితవు పలికారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మహిళా ఆత్మగౌరవం ఏ విధంగా దెబ్బతిన్నదో వివరించారు. కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ గతంలో మీనాక్షి నటరాజన్‌ను ఉద్దేశించి చేసిన 'టంచ్ మాల్' వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, అప్పుడు మహిళల ఆత్మగౌరవం ఏమైందని ప్రశ్నించారు. గాంధీ కుటుంబం తప్ప ఇతర మహిళలకు ఆ పార్టీలో గౌరవం లేదని విమర్శించారు. 2004-2014 మధ్య కాంగ్రెస్ హయాంలో అత్యాచార కేసులు 18 వేల నుండి 36 వేలకు పెరిగాయని, సిక్కుల ఊచకోత సమయంలో మహిళలపై జరిగిన దాడులే వారి పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. గతంలో మహిళా బిల్లుకు బీజేపీ బేషరతుగా మద్దతు తెలిపినా, లోక్‌సభలో ప్రవేశపెట్టకుండా కాంగ్రెస్ కాలయాపన చేసిందని ఆరోపించారు. మహిళా బిల్లుపై కాంగ్రెస్ వైఖరిని ఆ పార్టీకే చెందిన మీరా కుమార్, ప్రతిభా పాటిల్ వంటి వారే తప్పుపట్టారని గుర్తు చేశారు. సుష్మా స్వరాజ్, రాజమాత సింధియా, ఆనంది బెన్ పటేల్ నుండి నేటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు ఎందరో మహిళలకు బీజేపీ ఉన్నత పదవులు ఇచ్చిందని మాధురి చంద్ర పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు తమ పార్టీ నేతలను నిలదీయాలని, మహిళా బిల్లును వ్యతిరేకించే వారి ఇళ్ల ముందు ధర్నా చేయడానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు.

### జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల 9వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**మోత్కూరు, ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య ):** సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభ 9వ, వార్షికోత్సవం ఈనెల 28న జిల్లా కేంద్రంలో జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు మండల సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం గనగాని నర్సింహ్మా, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, నాయకులు రఘువర్ధన్ రావు, ఎట్ల యాదగిరి రెడ్డి, యుగంధర్, నర్సింగ్ రావు,సాయి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**- ఎమ్మెల్యే సామేల్**



**మోత్కూరు, ఏప్రిల్ 23 ( వార్త వేదిక సూర్య ):** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కోరారు. గురువారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో టాపర్స్ లను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి 5000 నగదు పురస్కారం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యా గారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గానికి ఒక్కటి 200 కోట్లతో ఇంటి గ్రెడ్ పాఠశాలను మంజూరు చేశారని అన్నారు. విద్యార్థులకు మెస్ చార్జీలకు అనుగుణంగా 40% మెస్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల, కళాశాల ఎస్ ఓ యాదమ్మ, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, తహశీల్దార్ పి. జ్యోతి, ఎంపీడీవో బాలాజీ నాయక్, మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్,కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల, మొగుళ్ళ అనురాధ, గనగాని శైలజ, కారుపోతుల వెంకన్న గ్రంథాలయం చైర్మెన్ కోమటి మత్స్యగిరి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి , పిఎసిఎస్ మాజీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, సోషల్ మీడియా కన్వీనర్ పాలోజు శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**